# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 14, అక్టోబర్ 2026 16 పేజీలు




## సింగరేణి కార్మికులకు దసరా ధమాకా!

ఒక్కొక్కరికి రూ.1,53,912 లాభాల వాటా

ప్రజాభవన్‌లో ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

16వ పేజీలో...



## పుష్కర పనులు యుద్ధ ప్రాతిపదికన..

# పూర్తి చేయాలి

ఆలయ అభివృద్ధి, ఘాట్ల నిర్మాణంపై కలెక్టర్ అంకిత్ సమీక్ష

ఐటీసీ నుంచి భద్రాచలం బ్రిడ్జి వరకు రహదారి సుందరీకరణ

వారంలోగా ప్రణాళిక.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు



**భద్రాచలం, అక్టోబరు 13(ప్రభాతవార్త) :** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు.

2వ పేజీలో...



## సీతారామ ప్రధాన కాల్వ..

# విస్తరణకు గ్రహణం

మూడేళ్లుగా నిలిచిన నిర్మాణ పనులు

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి భూసేకరణ జాప్యం

రాజారావుపేట వరకే మెయిన్ కెనాల్ పూర్తి

పాపకొల్లు గుట్టల వరకు ఇంకెప్పుడు

ఏడాదిలోపు రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేసి నీళ్లు పారించారు

మరోవైపు మండుతున్న ఎండలు

తగ్గుతున్న భూగర్భ జలాలు

సాగునీటి కోసం రైతుల అగచాట్లు





**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:** మండుతున్న ఎండలు.. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. అడుగంటుతున్న భూగర్భ జలాలు.. వర్షాభావంతో నీరు లేక వెలవెలబోతున్న చెరువులు.. బోర్లలో తగ్గుతున్న నీటి నిల్వలు.. వెరసి జూలూరుపాడు మండలంలో సాగునీటి సంక్షోభం తీవ్రమవుతోంది. కళ్లముందే పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గోదావరి జలాలను అందించి సాగుకు భరోసా కల్పించాల్సిన సీతారామ ప్రాజెక్టు

2వ పేజీలో...




భద్రాద్రి జిల్లాలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

6 కొత్త సబ్‌స్టేషన్లు అందుబాటులోకి.. మరో 16 నిర్మాణంలో

27 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు.. 29 ప్రత్యామ్నాయ 33 కేవీ లైన్లు

వోల్టేజీ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు..

రూ.19.22 కోట్లతో గిరిజన ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యాలు

## విద్యుత్ డిమాండ్‌కు దీటుగా..

# సబ్‌స్టేషన్ల విస్తరణ!

**కొత్తగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు విద్యుత్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. గత రెండున్నరేళ్లుగా చేపట్టిన పనుల్లో భాగంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, వోల్టేజీ సమస్యల నివారణ, ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ల ఏర్పాటు వంటి చర్యలకు ప్రాధాన్యం ఇస్తోంది.

2లో...

# పుష్కరాల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

**నిర్దేశిత గడువులోగా పనులు:**

ఆలయ ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి, ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి, గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం 200 మంది కార్మికులు, 10 ప్రత్యేక బృందాలతో పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

**30 అడుగులకు రహదారి విస్తరణ:**

ఆలయం నుంచి గోదావరి స్నాన ఘట్టాలకు వెళ్లే రహదారిని ప్రస్తుత 25 అడుగుల నుంచి 30 అడుగులకు విస్తరించే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అడ్డంకులను తొలగించి, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

**ఘాట్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి:**

గోదావరి ఉత్తర వైపు 270 మీటర్లు, దక్షిణ వైపు 230 మీటర్ల మేర చేపడుతున్న ఘాట్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. మెట్లు, ల్యాండింగ్ ప్రాంతాలు, రక్షణ గోడలను పటిష్టంగా నిర్మించాలని, పగుళ్లు ఏర్పడిన పాత గోడలకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

**ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు:**

పుష్కరాల సమయంలో రద్దీని నియంత్రించేందుకు వైకుంఠధామానికి మరో రహదారి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్ణశాల పనులకు టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

**వారంలో సుందరీకరణ ప్రణాళిక:**

ఐటీసీ నుంచి భద్రాచలం బ్రిడ్జి వరకు సుమారు మూడు కిలోమీటర్ల రహదారిని పుష్పించే మొక్కలు, బొగన్‌విల్లియాతో సుందరీకరించేందుకు వారం రోజుల్లో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సేవలు, రవాణా, పోలీసు భద్రత వంటి సదుపాయాలను ముందస్తుగా కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదరరావు, ఆర్‌అండ్‌బీ ఈఈ నాగేశ్వరరావు, దేవస్థానం డీఈ రవీందర్‌రావు, తహసీల్దార్ రవికుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రధాన కాల్వ... విస్తరణకు గ్రహణం

మొదటి పేజీ తరువాయి..

కాల్వల నిర్మాణం మాత్రం ఆశించిన వేగంగా సాగడం లేదు. ప్రధాన కాల్వ విస్తరణ పనులు మూడేళ్లుగా అసంపూర్తిగా ఉండగా, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ అడ్డంకిగా మారింది. ఫలితంగా గోదావరి జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాజారావుపేట వరకే మెయిన్ కెనాల్**

జూలూరుపాడు మండల పరిధిలోని నల్లబండబోడు ప్రాంతం నుంచి పాపకొల్లు గుట్టల వరకు సీతారామ మెయిన్ కెనాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ, పనులు రాజారావుపేట వరకే పరిమితమయ్యాయి. అక్కడి నుంచి పాపకొల్లు అటవీ ప్రాంతం వరకు చేపట్టాల్సిన కాల్వ తవ్వకాలు మూడేళ్ల కాలంగా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రతిపాదిత ప్రాంతాలకు గోదావరి జలాలను ప్రధాన కాల్వ ద్వారా తరలించే లక్ష్యం నెరవేరడం లేదు. మరోవైపు జూలూరుపాడు-వినోబానగర్ గ్రామాల సరిహద్దు ప్రాంతంలో సీతారామ మెయిన్ కెనాల్ నుంచి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నారు. సుమారు రూ.100 కోట్ల వ్యయంతో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణాన్ని ఏడాదిలోనే పూర్తి చేసినట్లు స్థానికంగా పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సీతారామ మెయిన్ కెనాల్ మిగిలిన పనులు మాత్రం ఎందుకు ముందుకు సాగడం లేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**155 ఎకరాలు అవసరం.. ఇంకా ప్రాథమిక దశలోనే**

రాజారావుపేట ప్రాంతం నుంచి పాపకొల్లు అటవీ ప్రాంతం వరకు సీతారామ మెయిన్ కెనాల్ నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారు. ఈ పనులకు సుమారు 155 ఎకరాల భూమి అవసరమని గుర్తించినట్లు సమాచారం. అయితే ఈ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉండటంతో కాలువ నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై స్పష్టత కనిపించడం లేదు.

ఒకవైపు సాగునీటి అవసరాలు పెరుగుతుండగా, మరోవైపు కాలువ నిర్మాణం కోసం భూముల గుర్తింపు, సేకరణ ప్రక్రియలో జాప్యం కొనసాగడం రైతులకు శాపంగా మారుతోంది. సకాలంలో పనులు పూర్తయితేనే రానున్న సాగు అవసరాలకు గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

**డిస్ట్రిబ్యూటరీలకు భూసేకరణే బ్రేక్**

ప్రధాన కాలువలతో పాటు పొలాలకు నీటిని చేర్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం కూడా కీలకమే. జూలూరుపాడు మండలంలో ఈ కాల్వల నిర్మాణానికి సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించి, ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఎంత మేర అవసరమో గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూముల్లో అక్కడక్కడ అవసరమైన పనులు జరుగుతున్నప్పటికీ, ప్రైవేటు భూముల సేకరణలో మాత్రం తీవ్ర జాప్యం నెలకొంది. రైతులకు చెందిన పట్టా భూములను సేకరించాలంటే గ్రామసభలు నిర్వహించడం, భూముల వివరాలను నిర్ధారించడం, నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం వంటి ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ పనులన్నీ పూర్తయిన తర్వాతే ఆయా భూముల్లో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయి నాలుగైదు నెలలు గడుస్తున్నా భూసేకరణ ప్రక్రియలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని స్థానికంగా చర్చ జరుగుతోంది. భూసేకరణ పూర్తికావడానికి మరో నాలుగు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చని కొన్ని శాఖల ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే కాల్వల నిర్మాణం మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది.

**ఎండల ధాటికి మాడుతున్న పంటలు**

మండలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో పంటలకు నీటి అవసరం అధికమైంది. వర్షాలు లేక చెరువులు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లపై ఆధారపడిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

కొంతమంది రైతులు సీతారామ మెయిన్ కెనాల్ నుంచి స్వచ్ఛందంగా మోటార్లు ఏర్పాటు చేసుకుని పంటలకు నీటిని అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కృషితో కొన్ని ప్రాంతాల్లో గోదావరి జలాలను పంటలకు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాకర్ల ఎర్రచెరువు, గుండెపుడి, మేడికుంట, కొత్తూరు శనగచెరువులకు గోదావరి జలాలను తాత్కాలికంగా మళ్లించేందుకు చర్యలు చేపట్టడంతో ఆయా చెరువుల ఆయకట్టులోని పంటలకు కొంతమేర సాగునీరు అందించే అవకాశం ఏర్పడింది. మరికొన్ని చెరువులను కూడా గోదావరి జలాలతో నింపాలని రైతుల నుంచి డిమాండ్ వస్తోంది. అయితే ఈ తాత్కాలిక చర్యలతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని, ప్రధాన కాల్వలతో పాటు డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

**భూసేకరణ వేగవంతం చేయాలి**

సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందుబాటులోకి వస్తే జూలూరుపాడు మండలంలో సాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. కానీ ప్రధాన కాల్వ పనులు అసంపూర్తిగా ఉండటం, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి భూసేకరణలో జాప్యం కొనసాగడం వల్ల ఆశించిన ప్రయోజనాలు అందడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన నష్టపరిహారం చెల్లింపులు పూర్తి చేసి, కాల్వల నిర్మాణ పనులను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు. ఎండల తీవ్రత, నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని సీతారామ మెయిన్ కెనాల్‌ను పాపకొల్లు గుట్టల వరకు విస్తరించడంతో పాటు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలైతేనే రైతులకు నిజమైన ఊరట లభించనుంది.

# మైనర్ మిస్సింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలి

**నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

మైనర్ బాలబాలికలు కనిపించకుండా పోయిన కేసులను పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ప్రతి కేసులో తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..మైనర్ మిస్సింగ్ ఫిర్యాదు అందిన వెంటనే కేసు తీవ్రతను గుర్తించి, ఆలస్యం చేయకుండా చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలని సూచించారు. మిస్సింగ్ అయిన బాలబాలికల ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, మొబైల్ ఫోన్ సమాచారం, ఇతర అందుబాటులో ఉన్న ఆధారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.



బాలబాలికలు ప్రమాదంలో ఉన్నారనే అనుమానం ఉన్నప్పుడు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని, మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ వంటి కోణాల్లోనూ కేసు పరిస్థితులకు అనుగుణంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మైనర్ల ఆచూకీని త్వరితగతిన గుర్తించేందుకు కృషి చేయాలన్నారు.ప్రతి మైనర్ మిస్సింగ్ కేసు పురోగతిని ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, దర్యాప్తులో నిర్లక్ష్యం వహించే అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరిస్తూ సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు, దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు, వ్యాపారుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటుతో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రహదారులు, ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు స్పష్టంగా కనిపించేలా కెమెరాలను అమర్చుకోవాలని తెలిపారు.

ప్రజలు తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని సూచించారు.

ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగాలని, ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాల తనిఖీలు చేపడుతూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాల పత్రాలను పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచుతూ అక్రమ రవాణా, నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర అవసరమైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.

మహిళల భద్రత, స్వీయరక్షణపై ఉమెన్ సేఫ్టీ విభాగం, షీటీమ్ బృందాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ముందుకు సాగేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, నర్సింహారావు, సాంబరాజు, సుశీల్ సింగ్, ఏవో కళావతి పాల్గొన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు దీటుగా.. సబ్‌స్టేషన్ల విస్తరణ!

**6 సబ్‌స్టేషన్లు అందుబాటులోకి.. మరో 16 నిర్మాణంలో!**

జిల్లాలో భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 18 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచారు. అదనంగా 27 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ అవసరాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆరు 33/11 కేవీ సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాగా, మరో 16 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరో ఏడు సబ్‌స్టేషన్లకు టెండర్ ప్రక్రియ చేపట్టారు. ఈ ఏర్పాట్లతో ప్రస్తుత సబ్‌స్టేషన్లపై విద్యుత్ లోడ్ తగ్గడంతో పాటు భవిష్యత్తులో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా సామర్థ్యం పెరగనుంది.

**వోల్టేజీ సమస్యలకు చెక్!**

ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, వ్యవసాయ ఫీడర్ల చివరి ప్రాంతాల్లో ఎదురయ్యే లోవోల్టేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. గుండాల, ఆళ్లపల్లి, ఇల్లందు మండలాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన ఎనిమిది వోల్టేజ్ బూస్టర్లను ఏర్పాటు చేశారు. అలాగే 2 ఎంవీఏఆర్ సామర్థ్యం కలిగిన 65 కెపాసిటర్ బ్యాంకులతో పాటు అదనంగా మరో 37 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. మరో మూడు కెపాసిటర్ బ్యాంకులకు అనుమతులు మంజూరయ్యాయి. అధిక లోడ్ ఉన్న 99 విద్యుత్ ఫీడర్లపై 600 కేవీఏఆర్ సామర్థ్యం కలిగిన కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. దీంతో వోల్టేజీ హెచ్చుతగ్గులు తగ్గి రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉంది.

**అంతరాయాలు తగ్గించేందుకు ప్రత్యామ్నాయ లైన్లు**

విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించేందుకు 29 ప్రత్యామ్నాయ 33 కేవీ లైన్లను ఏర్పాటు చేశారు. ఏదైనా సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం తలెత్తినా, బ్రేక్‌డౌన్ జరిగినా మరో సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా ఈ వ్యవస్థను రూపొందించారు. దీనివల్ల విద్యుత్ అంతరాయాల వ్యవధి తగ్గి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి.

**రెండేళ్లలో 1,380 ట్రాన్స్‌ఫార్మర్లు**

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో కీలకమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అధిక లోడ్‌తో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, సామర్థ్య పెంపు చేపడుతున్నారు. 2025 నుంచి 2026 వరకు జిల్లాలో 1,380 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో ట్రాన్స్‌ఫార్మర్లపై ఒత్తిడి తగ్గి, తరచూ తలెత్తే సాంకేతిక సమస్యలను నివారించేందుకు అవకాశం కలుగుతుంది.

**రిజన ప్రాంతాలకు రూ.19.22 కోట్లతో విద్యుత్ సౌకర్యాలు**

ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (డీఏజేజీయూఏ) పథకం కింద జిల్లాలోని 6,444 గృహాలకు, 1,045 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ పథకంలో భాగంగా 250 ట్రాన్స్‌ఫార్మర్లు, 63 కిలోమీటర్ల 6.3 కేవీ లైన్, 290 కిలోమీటర్ల ఎల్‌టీ లైన్లను రూ.19.22 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు విద్యుత్ సదుపాయాలను విస్తరించడంలో ఈ పనులు కీలకంగా నిలుస్తున్నాయి.

**యాసంగి, వేసవికి ముందస్తు ఏర్పాట్లు**

రాబోయే యాసంగి పంటకాలం, వేసవి నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాన్ని అంచనా వేసి టీజీఎన్‌పీడీసీఎల్ పంపిణీ నెట్‌వర్క్‌ను ముందస్తుగా బలోపేతం చేస్తున్నారు. వ్యవసాయ రంగంతో పాటు గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్ అందించేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నారు. వినియోగదారులు కూడా విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపునకు సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేస్తూ, రాబోయే యాసంగి, వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపడుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం విద్యుత్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు వోల్టేజీ సమస్యలు, సరఫరా అంతరాయాలను తగ్గించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించి సంస్థకు సహకరించాలని ఆయన కోరారు.

# విబిజి రామ్‌జీ పథకం పనులు ప్రారంభం

## గ్రామాభివృద్ధికి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి పిలుపు



**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 13:**

గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో విబిజి రామ్‌జీ పథకం పనులను ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని తెల్ల రాళ్ల గుట్ట వద్ద గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన పనుల నిర్వహణలో అందరూ సహకరిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. విబిజి రామ్‌జీ పథకం కింద చేపట్టే పనులను గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని, పనుల అమలులో ప్రజలు భాగస్వాములై తమ సహకారం అందించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని అందరి సహకారంతో ముందుకు సాగుతామని సర్పంచ్ తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తిస్తూ, ప్రజలకు ప్రయోజనం చేకూరే కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొందిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కే. గంగయ్య, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## మంజుల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**

విద్యార్థి, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మంజుల అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్ అన్నారు. సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ పట్టణ నాయకురాలు, జర్నలిస్టు మంజుల అనారోగ్యంతో మృతిచెందగా, ప్రజలు, పార్టీ శ్రేణుల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని స్థానిక ఐఎఫ్టీయూ కార్యాలయంలో ఉంచారు. మంగళవారం ఐఎఫ్టీయూ కార్యాలయానికి చేరుకున్న మేయర్ మూడ్ గణేష్ ఆమె మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థి ఉద్యమాల నుంచి జర్నలిస్టుగా, ప్రజా ఉద్యమ నేతగా ప్రజల పక్షాన నిలిచి గళమెత్తారని గుర్తుచేసుకున్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భర్త, జర్నలిస్టు జంపన్నకు, వారి కుమారుడికి, కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ తదితరులు వున్నారు.

# శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలను పరిశీలించిన డీపీఓ

**నిర్మాణంలో జాప్యంపై అధికారులకు కీలక సూచనలు**

**వెంకటాపురం భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి.**

**నెల్లిపాకకు నూతన భవనం మంజూరుకు కృషి చేస్తా జిల్లా పంచాయతీ అధికారి అనూష**



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 13**

: గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలనా సేవలు అందించేందుకు గ్రామపంచాయతీ కార్యాలయాలు సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) అనూష పేర్కొన్నారు. అశ్వాపురం మండల పర్యటనలో భాగంగా నెల్లిపాక, వెంకటాపురం గ్రామపంచాయతీల సర్పంచుల విజ్ఞప్తి మేరకు నిర్మాణంలో ఉన్న, శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ భవనాలను ఆమె పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ విజ్ఞప్తి మేరకు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని డీపీఓ అనూష పరిశీలించారు. భవన నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనప్పటికీ వివిధ కారణాలతో పనుల్లో జాప్యం జరిగిందని, ఇటీవల నిర్మాణ పనులు తిరిగి కొనసాగుతున్నాయని సర్పంచ్ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన డీపీఓ, నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం నెల్లిపాక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డీపీఓ అనూష పరిశీలించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన పాత భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరినప్పటికీ, అదే భవనంలో గ్రామపంచాయతీ కార్యకలాపాలు కొనసాగుతున్న పరిస్థితిని ఆమె పరిశీలించారు. నెల్లిపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ముంద్రు రామకృష్ణ వినతి మేరకు కార్యాలయ భవనం పరిస్థితిని తెలుసుకున్నారు. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయ నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను సర్పంచ్ ఆమెకు వివరించారు. గ్రామపంచాయతీకి నూతన భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన డీపీఓ అనూష, నెల్లిపాక గ్రామపంచాయతీకి నూతన భవనం మంజూరు చేయించే అంశంపై ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నిందితుడు కి రిమాండ్

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ ఘటనకు సంబంధించి అక్టోబర్ 3న క్రైమ్ నంబర్ 150/ 2026తో కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత, 2023లోని పలు సెక్షన్లతో పాటు పోక్సో చట్టం, 2012లోని సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో రాయల కోటయ్యను నిందితుడిగా పేర్కొనగా, ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని మణుగూరు న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం భద్రాచలం సబ్ జైలుకు తరలించినట్లు అశ్వాపురం ఎస్సై బి శాంతి తెలిపారు.

## నేడు అశ్వాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ నిర్వహణ**

**ఉచితంగా కళ్లజోళ్లు, కంటి ఆపరేషన్లు**

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 13:**

మండల ప్రజలకు కంటి వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్, వైరా లయన్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ సత్య ప్రకాష్ నల్లగట్ల తెలిపారు. అశ్వాపురం మండల కేంద్రంలోని కాలవ బజారులో ఉన్న సాయిబాబా ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వెల్లడించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఈ శిబిరం ద్వారా వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో వివిధ రకాల కంటి సమస్యలకు సంబంధించి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించడంతో పాటు, కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్య ప్రకాష్ నల్లగట్ల విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలను పొందాలని నిర్వాహకులు సూచించారు

# భూ సర్వే లో మండల సిబ్బంది చూపిన కృషి అభినందనీయం

## ప్రశాంతంగా లక్ష్మిపురంలో మొదటి దశ సర్వే పూర్తి పట్ల జెసి హర్షం

**తల్లాడ అక్టోబర్ 13 ప్రభాతవార్త**





రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేపట్టి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపిన నేపథ్యంలో 18 రోజుల నుండి మొదటి దశలో లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన సర్వే శాంతియుతంగా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముగించడం అభినంద నీయమని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు మంగళవారం లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న సర్వేను తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డితో కలిసి పరిశీలించారు 18 రోజుల నుండి సర్వే చేపట్టిన టీం 540 ఎకరాలు సర్వే చేపట్టి రైతుల భాగస్వామ్యంతో సమస్యలు రాకుండా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు సర్వే కు ముందే తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కార్యక్రమం విజయవంతం కావాలంటే చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే మీరే పెద్ద మనుషుల ద్వారా చర్చించుకోవాలని అలా అయితేనే సర్వే ముందుకు సాగుతుందని లేనిపక్షంలో మీరే నష్టపోతార నీ స్పష్టం చేశారు ఒక సర్వే నెంబరు సర్వే చేసేటప్పుడు సమస్య ఉత్పన్నమైతే సిబ్బంది మరో నెంబరు సర్వే చేస్తారని ఈ సమయంలో రైతులు సమన్వయంతో చర్చించుకుని అంగీకారానికి వస్తే ఎవరైతే సాగులో ఉన్నా రో వారి వివరాలు పహానిలో నమోదు చేయడం వెంటనే వారికి పంచనామా కాపీలు అందజేయడం జరుగుతుందని రైతుల్ని కోరడంతో మొత్తం మీద రెండు మూడు చిన్న చిన్న సమస్యల మినహా గ్రామంలో సర్వే విజయవంతమైంద నీ చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో గిర్ధవర్ ఎండి వసీం జి పి ఓ లు మమత గురవయ్య హనుమంతరావు ప్రమీల నూర్జహాన్ స్వప్న రామాంజనేయులు ఎన్ శ్రీను సర్వేయర్ పాల్గొన్నారు

## మంగళ గౌరీదేవి గా అలంకరణ

**తల్లాడ అక్టోబర్ 13 ప్రభాతవార్త**

తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మూడో రోజు శ్రీ మంగళ గౌరీ దేవి గా అలంకరించారు ఈ సందర్భంగా తల్లడ కు చెందిన జవాది నరసింహారావు రాణి దంపతులు అలంకరణక చేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు








## ఎస్సై, పోలీస్ శిక్షణకు 100 మంది గిరిజన అభ్యర్థుల ఎంపిక

**సర్టిఫికెట్ల పరిశీలన, ఫిజికల్ టెస్టులు పూర్తి.**

**మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసిన అధికారులు**

భద్రాచలం, అక్టోబరు 13(ప్రభాత వార్త):



గిరిజన అభ్యర్థులకు ఎస్సై, పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహించిన ఎంపిక ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ చందన తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, ఫిజికల్ టెస్టులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా అధికారులు అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించడంతోపాటు శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, మెరిట్ ప్రాతిపదికన మొత్తం 100 మంది గిరిజన అభ్యర్థులను ఎంపిక చేసినట్లు చందన వెల్లడించారు. వీరిలో 67 మంది బాలురు, 33 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. గిరిజన యువత పోలీస్, ఎస్సై ఉద్యోగాలకు పోటీపడేలా ఉచిత శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, పీజీహెచ్ఎం మోతేరు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఫిజికల్ డైరెక్టర్లు రాంబాబు, నాగేశ్వరరావు, పార్వతి, కృష్ణారావుతోపాటు పీఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి

**దుమ్ముగూడెం పి హెచ్ సి లో వైద్య పరికరాలు అందించిన ఎమ్మెల్యే పిఓ**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 13)

ఏజెన్సీలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు మంగళవారం దుమ్ముగూడెం పిహెచ్సిలో సుమారు 53 వేల రూపాయల విలువచేసే పరికరాలను వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డికి అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలోనున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యంగా డెలివరికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అత్యవసర రోగులకు ఉపయోగపడే పరికరాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు ప్రభుత్వ వైద్యశాలలు అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ సైదులు డిసిహెచ్ రవిబాబు వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ పర్షిక తులసమ్మ తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు ప్రజాప్రతినిధులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు



# పంచాయతీలో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

**అవినీతి ఆరోపణలపై తేలాలి నిజానిజాలు**

**అభివృద్ధి పనుల లెక్కలు తేల్చాల్సిందే!**

**ఇంటి యజమానులపై డెవలప్‌మెంట్ చార్జీల భారమా?**

**మూడు నెలలుగా కార్మికులకు వేతనాలేవీ?**

**అక్రమాలపై నివేదిక ఇవ్వండి.. డీపీఓకు సబ్ కలెక్టర్ ఆదేశం**

**పారదర్శక పాలన ఏది? ప్రజలకు సమాధానం చెప్పాలి!**

**అవినీతి ఆరోపణలపై సీపీఎం సమరభేరి**

భద్రాచలం, ప్రభాతవార్త:



భద్రాచలం గ్రామపంచాయతీలో అనేక రోజులుగా ఎటు ప్రజల నుండి అటు ప్రజా సంఘాల నుండి వినిపిస్తున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల నుంచి కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల వరకు వస్తున్న ఆరోపణలపై అధికారులు మౌనం వీడి వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరారు. ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ, పంచాయతీలో అభివృద్ధి పనులపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. అక్రమాల ఆరోపణలతో పాలకవర్గంలోనూ విభేదాలు తలెత్తుతున్నాయని, బిల్లుల చెల్లింపులపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులెవరో తేల్చాలని డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, ఇళ్ల యజమానుల నుంచి వసూలు చేస్తున్న డెవలప్‌మెంట్ చార్జీలను రద్దు చేయాలని కోరారు. కొత్తగా నిర్మించిన ప్రతి ఇంటికీ దరఖాస్తు ఆధారంగా సర్వే చేసి ఇంటి పన్ను విధించాలని, నివాస ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా పంచాయతీ తీర్మానం చేయాలన్నారు. పంచాయతీ ఫ్లోర్ లీడర్ బండారు శరత్‌బాబు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు పెంచడంతోపాటు సకాలంలో చెల్లించాలని కోరారు. ధర్నా అనంతరం నాయకులు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఆరోపణలపై సమగ్ర నివేదిక అందించాలని డీపీఓను ఆదేశించారు. పారదర్శక పాలనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సీపీఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నం గంగ, డి. సీతాలక్ష్మి, ఇర్పా అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

**క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడిన విద్యుత్ డివిజనల్ ఇంజనీర్**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 13)



దుమ్ముగూడెం మండలం నర్సాపురం, సీతారాంపురం గ్రామాల్లో మంగళవారం భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) జీవన్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ పొలాలను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారుఈ సందర్భంగా వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరా లోవోల్టేజీ సమస్యలు విద్యుత్ అంతరాయాలు ప్రస్తుత పంటల సాగు పరిస్థితులు సాగు కాలపరిమితి తదితర అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు రైతుల అభిప్రాయాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారుసీతారాంపురం గ్రామంలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రైతులు కోరారు ప్రస్తుతం దుమ్ముగూడెం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ లైన్ దూరంగా ఉండటంతో అప్పుడప్పుడు విద్యుత్ అంతరాయాలు ఏర్పడటంతో పాటు లోవోల్టేజీ సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే తమకు మెరుగైన విద్యుత్ సరఫరా లభిస్తుందని రైతులు అభిప్రాయపడ్డారుఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్‌ను పొదుపుగా అవసరమైన మేరకు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవసాయ సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని రెండో పంట సాగు విషయంలో సంబంధిత ప్రభుత్వ సూచనలను పాటించాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారుఅలాగే రైతులు తమ వ్యవసాయ మోటార్ల వద్ద తగిన సామర్థ్యం గల కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు వీటి వల్ల పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి వోల్టేజీ సమస్యలను కొంతవరకు తగ్గించేందుకు మోటార్లు పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల రక్షణకు సహాయపడుతుందని వివరించారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఏఈ మోహన్ రెడ్డి నర్సాపురం లైన్‌మన్ వెంకటేశ్వర్లు సిబ్బంది సీతారాంపురం గ్రామ రైతులు పాల్గొన్నారు

# చదరంగం పోటీలకు ఎంపికలు

కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కల్లూరు లోని పీఎం శ్రీ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి జట్ల ఎంపికలను మంగళవారం చేయడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఐదుగురు బాలురను మరియు బాలికలను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర చదరంగం పోటీలు ఈనెల 15, 16, 17 తేదీలలో హైదరాబాదులో నిర్వహించే పోటీలకు హాజరు పరుస్తున్నట్లు వివరించారు. ఇక్కడ నుంచి ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, 19 సంవత్సరాల లోపు ఎస్జీఎఫ్ సెక్రటరీ మూసా ఖయ్యూం ఆర్బిటర్ తల్లపురెడ్డి గౌతంరెడ్డి ఇక్కడికి వచ్చినట్లు క్రీడాకారులు కుఅందరు కూడాను ఉచిత భోజన వసతి కల్పించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టు అర్జున్ రావు, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యాయామ విద్య విభాగం కల్లూరు మండలం వీర రాఘవయ్య, ఖమ్మం జిల్లా వారు పాల్గొన్నారు.



# విపత్తుల నివారణ పై విద్యార్థినుల ర్యాలీ

**విపత్తుల నివారణపై అవగాహనతోనే సురక్షిత సమాజ నిర్మాణం**

**ప్రియదర్శిని చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు పిలుపు**




**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 13, ప్రభాత వార్త:** ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విపత్తుల ప్రమాదాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, విపత్తుల నివారణపై అవగాహన కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. విపత్తులు సంభవించినప్పుడు ధైర్యంగా, అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థినులు పుస్తక జ్ఞానంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఆచరణాత్మక అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కొత్తగూడెం ఎన్డీఆర్ఎఫ్ ప్రతినిధి టి. వెంకటేష్ మాట్లాడుతూ, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడం, ప్రమాద తీవ్రతను తగ్గించడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలను సమర్థవంతంగా చేపట్టడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువత విపత్తుల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుని, అత్యవసర సమయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజానికి అండగా నిలవాలని, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రక్షించే విధానాలపై విద్యార్థినులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ – ఖమ్మం అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ , ఆపదమిత్ర లో ట్రైనింగ్ పొందిన ఎస్ భార్గవి, జి శిరీష, కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివరామకృష్ణ, యువజన సంఘ సభ్యుడు ఎం.డి. షరూక్ ఇమ్రాన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఒకే బంధువర్గానికే పదవులా..?

**కలిసివస్తే ఐక్యత కోసం ఎదురుచూపు...**

**త్వరలో జిల్లా, నగర కమిటీల ఏర్పాటు**

**విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు నాయకులు**



**ఖమ్మం, అక్టోబర్ 13(ప్రభాత వార్త)** ఏళ్ల తరబడి ఒకే జెండా కింద కలిసి పనిచేసిన మున్నూరు కాపు సంఘం కార్యకర్తలు, నాయకులు ప్రస్తుతం విభేదాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల పంపకంలో సమతుల్యత లేకపోవడం,కొందరికే ప్రాధాన్యం ఇవ్వడం వంటి పరిణామాలు సంఘాన్ని మూడు వర్గాలుగా విడదీసే పరిస్థితికి దారితీశాయని ఆరోపించారు. అయితే వ్యక్తిగత విభేదాల కంటే సంఘం ఐక్యతే ముఖ్యమని, కలిసేందుకు తాము ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఖమ్మంలోని రావర్తి శరత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్, సంఘం నగర అధ్యక్షుడు రావర్తి శరత్ మాట్లాడుతూ.. సంఘం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కకపోవడం బాధాకరంగా ఉందన్నారు. సీనియర్ నాయకుడు మేకల సంగయ్య ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని అవమానకరంగా భావిస్తున్నామని తెలిపారు. సంఘంలో అందరూ కలిసి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నడూ సంఘ కార్యకలాపాల్లో పనిచేయని శీలంశెట్టి వీరభద్రంను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించినప్పటికీ, ఐక్యత కోసం తాము ఆ నిర్ణయాన్ని అంగీకరించామని పేర్కొన్నారు.

**పదవుల కంటే బంధమే ముఖ్యం...**

సంఘంలో పదవులు శాశ్వతం కావని, కానీ మనుషుల మధ్య ఉన్న బంధాలు శాశ్వతంగా ఉండాలని నాయకులు పేర్కొన్నారు. 11 ఏళ్లుగా సంఘం పేరుతో సాగుతున్న వ్యవహారాలపై సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన ఉందన్నారు. రావర్తి కుటుంబానికి చెందిన వ్యక్తిని నగర అధ్యక్షుడిగా నియమించడాన్ని కూడా కొందరు కుట్రపూరితంగా మార్చారని ఆరోపించారు. సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి తమను ఎందుకు ఆహ్వానించలేదో నిర్వాహకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా అందరినీ కలుపుకుపోవాలనే ఉద్దేశం ఉంటే తమను కూడా పిలిచి మాట్లాడాల్సి ఉండేదన్నారు. మా మధ్య అభిప్రాయ భేదాలు ఉండొచ్చు.. కానీ సంఘం మాత్రం విడిపోకూడదు అని నాయకులు పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం బలంగా ఉండాలంటే ప్రతి వర్గం, ప్రతి కుటుంబం, ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. తమను పిలిచి మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తే కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమైక్యత కోసం చివరి వరకు ప్రయత్నిస్తామని, అయినా పరిస్థితి మారకపోతే కుల పెద్దలను సంప్రదించి తమ కార్యాచరణను తాము రూపొందించుకుంటామని తెలిపారు.

**త్వరలో కొత్త కమిటీల ఏర్పాటు...**

సంఘ నిర్మాణంలో ఎన్నోఏళ్లుగా పాటుపడిన వ్యక్తులకు గౌరవం కల్పించకుండా నిరక్ష్య ధోరణి అవలంబించడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. సంఘం విచ్ఛిన్నం కావడానికి ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించిన శీలంశెట్టి వీరభద్రమేనని బహటకంగా ఆరోపించారు. నియోజకవర్గ, మండల,గ్రామీణ స్థాయి నాయకులకు సముచిత స్థానం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము కూడా భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా కుల సంఘం కొరకు కష్టపడే వ్యక్తులను గుర్తించి వారితో కమిటీ నియామకం జరపనున్నట్లు స్పష్టం చేసారు. ఇటీవలే తాము తమ కులానికి చెందిన జూలూరుపాడుకు చెందిన నిరుపేద విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు రావడంతో ఉన్నతచదువుల ఖర్చు నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసి అదుకున్నట్లు పేర్కొన్నారు. సంఘ కార్యకలాపాలు నిలిచిపోకుండా త్వరలోనే జిల్లా, నగర కమిటీలను ఏర్పాటు చేస్తామని నాయకులు వెల్లడించారు. అయితే ఈ కమిటీలు ఎవరినీ వ్యతిరేకించేందుకు కాకుండా సంఘాన్ని బలోపేతం చేయడానికేనని తెలిపారు.సమావేశంలో ట్రస్టు బోర్డు సెక్రటరీ కలిశెట్టి నర్సయ్య, గౌరవ సలహాదారులు మూలగుండ్ల శ్రీహరి, నగర కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, కోయచలక ఉప సర్పంచ్ మాధవశెట్టి హన్మంతరావు, కార్మిక విభాగం అధ్యక్షుడు విప్లవ కుమార్, మహిళా విభాగం నాయకురాలు బాసెట్టి శ్రావ్య, నాయకులు బైరిశెట్టి పవన్ కుమార్, పసుపు లేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకులు, ఏటీఎంల వద్ద సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**పోలీస్ కమిషనర్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



బ్యాంకులు, ఏటీఎంల వద్ద సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, బ్యాంకుల అధికారులతో సమన్వయ సమావేశం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఏటియం, బ్యాంకుల వద్ద ఆర్థిక నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ బ్యాంకు ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, అలారం సిస్టంను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవడంతో పాటు పర్యవేక్షణ ఉండాలని బ్యాంకుల అధికారులకు సూచించారు.ఏటీఎం వద్ద పోలీస్ గస్తీ విధిగా ఉంటుందని అన్నారు.నేరం జరిగినప్పుడు వచ్చే అలర్ట్ అలారం సిస్టమ్ ను పోలీస్ స్టేషన్ కు లేదా పోలీస్ కామాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసే విధంగా ఆలోచన చేయాలని సూచించారు. ఏటియం సెంటర్ల బ్యాంకు లోపల, బయట పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు, వాహనాల కదలికలు, వారి ప్రవర్తనను సెక్యూరిటీ గార్డులు నిరంతరం గమనించాలని సూచించారు. ఏటీఎంలో నగదు నింపే సమయంలో భద్రతను మరింత పటిష్టం చేయాలని అన్నారు. బ్యాంకు సిబ్బందికి తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు తెలిసి ఉండాలని, హెల్ప్‌లైన్, పోలీస్‌స్టేషన్ నెంబర్లను స్పష్టంగా కనిపించే విధంగా బ్యాంకుల్లో ఏర్పాటు చేయాలన్నారు. అనుమానం వచ్చిన వ్యక్తులపై నిఘా ఉంచాలని సూచించారు. బ్యాంకులు, ఏంటీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష్యం వహించవద్దని సూచించారు. బ్యాంకు అధికారుల విన్నపాలను, సూచనలను పరిగణలోకి తీసుకోని అవసరమైన సహాయసహకారం అందిస్తామని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, లిడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఏసీపీలు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 13, ప్రభాత వార్త:** తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాధారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ ,కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# కుష్టు వ్యాధి సర్వేపై వైద్యశాఖ అప్రమత్తం

**ఈ నెల 22 నుంచి నవంబర్ 4 వరకు ఇంటింటి సర్వే**

**2,454 పాఠశాలలకు గాను 1,543 పాఠశాలల్లోనే ఆరోగ్య పరీక్షలు**

**క్షేత్రస్థాయి పర్యవేక్షణను ముమ్మరం చేయాలి: డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్**



కొత్తగూడెం, అక్టోబర్ 13 (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే, కంటి పరీక్షలు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలను జిల్లా లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సంబంధిత వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలని, అనుమానిత కేసులను గుర్తించి నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 64 కుష్టు వ్యాధి కేసులు నమోదైనట్లు వెల్లడించారు. పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 2,454 పాఠశాలలకు గాను ఇప్పటివరకు 1,543 పాఠశాలల్లోనే పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పాఠశాలల్లోనూ పరీక్షలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ఏకలవ్య పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు, మందులు అందించాలని సూచించారు. ప్రజారోగ్య కార్యక్రమాల లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ, శాఖల మధ్య సమన్వయం, సకాలంలో నివేదికలు తప్పనిసరని డీఎంహెచ్‌వో స్పష్టం చేశారు. సమావేశంలో సంబంధిత వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిజయదుర్గా నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేక అలంకారం**

**విజయదుర్గా అమ్మవారి నిర్వాహకులు యెర్రా కామేష్..**



కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 13 ప్రభాత వార్త : మధురబస్తీలో రాజేందర్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేకంగా అలంకరించి,వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అన్నపూర్ణాదేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు మధురబస్తీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అమ్మవారిని దర్శించుకుని అభిషేకం అనంతరం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో సందడిగా మారింది.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు యెర్రా కామేష్ ఆకాంక్షి ంచారు.నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.రానున్న రోజుల్లో కూడా వివిధ అలంకరణలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యదారి లక్ష్మణ్,బంటు నరేందర్,లక్కీ,నిఖిల్,జస్వంత్,దాసరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## ఐడీఓసీలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్వో పద్మావతి, డీపీఓ అనూష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారి దివ్యదర్శనం.**

**ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ రోహిత్ రాజు.**

**రుద్రాభిషేకం,చండీహోమం, లక్షకుంకుమార్చనతో భక్తిమయం**

**కూచిపూడి నృత్యాలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



పాల్వంచ, అక్టోబర్ 13,ప్రభాత వార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చి విశేషంగా ఆకట్టుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా ఉదయం ప్రాతఃకాలార్చన,శ్రీలక్ష్మీ గణపతి అనుష్ఠానాలు ,వేదపారాయణం,నవగ్రహ జపాలు, శ్రీసూక్త-మన్యుసూక్త పారాయణాలు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు.అనంతరం శ్రీ ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. మధ్యాహ్నం చండీహోమం, లక్షకుంకుమార్చన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో ఘనంగా జరిగాయి.దేవస్థానాన్ని సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించగా, శేషవస్త్రం, ప్రసాదం సమర్పించారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు .సాయంత్రం నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం అనంతరం పాల్వంచకు చెందిన శ్రీ సంతోషిణి నాట్య నిలయం కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.దేవస్థానంలో బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారి (అశ్వత్థనారాయణ) కళ్యాణం నిర్వహించనున్నట్లు, నాలుగో రోజు అమ్మవారు శ్రీ చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# పర్యాటక అభివృద్ధికి పీపీపీ బాట!

**పెట్టుబడులే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ**

**బతుకమ్మ వేడుకలకు ఘన ఏర్పాట్లు..**

**మంజూరైన పనులు వేగవంతం చేయాలి**

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్**



కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పర్యాటక అభివృద్ధి పనులు, బతుకమ్మ వేడుకలు, ప్రభుత్వ భూముల వినియోగంపై సమీక్షి ంచారు. కలెక్టర్ అంకిత్ కొత్తగూడెం నుంచి పాల్గొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో అడ్వెంచర్ పార్కులు, వాటర్ స్పోర్ట్స్, హోటళ్లు, ఎకో కాటేజీలు, హెరిటేజ్ గ్రామాల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వాణి ప్రసాద్ సూచించారు. ఇప్పటికే మంజూరైన పనులకు టెండర్లు వేగవంతం చేసి, రెండు వారాల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల్లో జిల్లాల పర్యాటక ప్రాంతాల వీడియోలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రత్యేకతను ప్రతిబింబించే లా నాణ్యమైన వీడియోలు సిద్ధం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రభుత్వ భూములు, ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటకులకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి భరోసా

## 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**మధిర అక్టోబర్ 13 ప్రభాతవార్త**



పేద మధ్యతరగతి బలహీన వర్గాల కుటుంబాల ఆడబిడ్డలకు పెళ్ళికి కల్యాణ లక్ష్మి భరోసాగా నిలుస్తున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. మంగళవారం మధిర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.మధిర పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారం కాకుండా, తల్లిదండ్రులకు అండగా నిలిచేలా కళ్యాణలక్ష్మి పథకం.. ఎంతో ఉపయోగపడుతోందన్నారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిర నియోజకవర్గంలో అర్హులైన అందరికీ చోటగట్టిన చెక్కులను అందజేయడం జరుగుతున్నదని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన కుటుంబాలకు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దోర్నాల శిరీష రవి, బెజ్జం రాజు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుతో అధిక దిగుబడులు

## రైతులకు అవగాహన కల్పించిన ఏ ఓ సాయి దీక్షిత్

**మధిర అక్టోబర్ 13 ప్రభాతవార్త**



రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుందని మధిర మండల వ్యవసాయాధికారి సాయి దీక్షిత్ సూచించారు. మంగళవారం మాటూరుపేట గ్రామంలో రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో మధిర మండల పరిసర గ్రామాల రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగం గా రైతు మురళి పొలంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన రాశి సీడ్స్ పత్తి పంటను రైతులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసే రైతులు పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన యాజమాన్య చర్యలను సరైన సమయంలో చేపట్టాలని సూచించారు. పత్తి పంటకు అవసరమైన ఎరువులను పంట దశకు అనుగుణంగా సమతుల్యంగా వినియోగించాలని, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అదేవిధంగా పంటలో కలుపు మొక్కలు పెరగకుండా సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని, పురుగుల ఉనికిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తున్న రైతులు మొక్కల పెరుగుదల, పూత మరియు కాయల అభివృద్ధిని నిశితంగా గమనిస్తూ తగిన యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ కంపెనీ టెరిటరీ మేనేజర్ పవన్ కుమార్, బాలకోటిరెడ్డి, ఏ ఈ ఓ లు సుష్మా జిష్ణు, రైతులతో పాటు కంపెనీ డీలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**మధిర అక్టోబర్13 ప్రభాతవార్త**

మధిర మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ ఎస్సై విశ్వతేజ కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మైకుల శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, ప్రధాన రహదారులపై ట్రాఫిక్కు ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనానికి చెరువులు, కాల్వల వద్దకు వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేయాలి:దండి

**చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 13...**



ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరంతర కృషి చేస్తూ ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు.. మంగళవారం చింతకాని మండల కేంద్రంలో కామ్రేడ్ గంగవరపు విజయకుమార్ భవనంలో జరిగిన సిపిఐ మండల సమితి సమావేశము నిర్వహించారు ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చి త్తశుద్ధి లేదని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశాన్ని పాలిస్తుందని విమర్శించారు...పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు కార్మికులు, రైతులు, వృవ సాయ కూలీల హక్కుల సాధన కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవరచాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నిర్మాణం, గత కార్యక్రమాల సమీక్ష, డిసెంబర్ 1,2,3 తేదిల్లో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభలు, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ల నమోదు తది తర అంశాలపై చర్చించారు రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు కార్యాచరణ రూపొందించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, రామాంజనేయులు, పావులూరి మల్లికార్జున రావు, కూచిపూడి రవి, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు పర్సా రామచంద్ర రావు, నారపోగు హేమ, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నాయకులు వదిమల వెంకటనర్సయ్య, తాళ్ళూరి యాదగిరి, తుపాకుల లక్ష్మీ నారాయణ, తుపాకుల సైదులు అంజయ్య, చాట్ల రమేష్, కొత్తపల్లి రమేష్, గుండ్ల బేబీ రాణి, దస్తగిరి, ఆవుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## సామినేని పరామర్శించిన సిపిఐ శ్రేణులు

**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 13.**



... పాతర్లపాడు గ్రామానికి చెందిన తీళిళీ మండల నాయకులు సామినేని అప్పారావు బైపాస్ సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ శ్రేణులు అప్పారావును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో నిబద్ధత,కలిగిన వ్యక్తి అందరిని మంచిగా పలకరిస్తూ సామాన్య వ్యక్తగా ఉంటారని ఆయన త్వరగా కోలుకోవాలని ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వైద్యుల సూచనలు పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను మండల కౌన్సిల్ సభ్యులు వదిలెం వెంకటనరసయ్య తాళ్లూరి యాదగిరి కొత్తపల్లి రమేష్ షేక్ దస్తగిరి దామాల రవి తదితరులు పాల్గొన్నారు




## శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు.

**ఎర్రుపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త.**



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు నేడు మూడవ రోజు ఉత్సవంలో భాగంగా ఉదయం 500 గంటల నుండి నిత్య



అర్చనలు, అనుస్థానములు, హోమములు, మండపారాధనలు నిర్వహించటం జరిగినది . ఉదయం 10.00 శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఉదయం 1100 గంటలకు మన్యసూక్తం హోమములు నిర్వహించటం జరిగినది. ఈరోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగినది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యము కలగకుండా కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు గారు పర్యవేక్షించినారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ముఖ్యఅర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, వేద పండితులు, అర్చకు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి.

## మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

## టూరిజం అభివృద్ధి అధికారికి వినతి పత్రం

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 13:**



అశ్వాపురం మండలం లో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ కు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా టూరిజం డెవలప్మెంట్ ఆఫీసర్ అనూష కు కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువును పర్యాటకరంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య వినతి పత్రం అందజేశారు.కాకతీయుల కాలం నాటి నిర్మించిన తుమ్మలచెరువు పర్యాటక రంగంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని అలాగే తుమ్మలచెరువుకు రోడ్డు సౌకర్యం, అలుగు తూము దగ్గర హై లెవెల్ బ్రిడ్జి,స్టీమర్లు పర్యాటకుల కొరకు ఘాట్ నిర్మాణం,గెస్ట్ హౌస్ నిర్మాణం, కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు తదితర పర్యాటక రంగానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కోరారు.తుమ్మలచెరువు పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి డిపిఓ,టూరిజం అభివృద్ధి అధికారిని సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మర్రి సంధ్య తెలిపారు.

# ప్రపంచ శాంతి సందేశంతో కింగ్ బుద్ధ చిత్రం రూపకల్పన



## ప్రముఖ నటుడుతో నేలకొండపల్లి లో షూటింగ్ చేస్తాం

## వంద బాషలలో వచ్చే బుద్ధ జయంతి కి విడుదల చేస్తా

## కింగ్ బుద్ధ సినిమా డైరెక్టర్, నటుడు సత్యారెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**
ప్రపంచ శాంతి సందేశంతో కింగ్ బుద్ధ (ప్రపంచ శాంతి కావాలి ) చిత్రంను రూపొందిస్తున్నట్లు చిత్రం డైరెక్టర్, నటుడు సత్యారెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రంను సందర్శించిన ఆయన ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పత్రిక విలేకరులతో నటుడు సత్యారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ యుద్ధాలు, వాటి వలన కలిగే అనర్ధాలను వివరిస్తూ యుద్ధాలు ఆగాలని ప్రపంచ శాంతి కావాలనే ఉద్దేశ్యంతో చిత్రంను తీస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రంను అమెరికా లో ప్రారంభించినట్లు చెప్పారు. థాయలాండ్, వియత్నం, శ్రీలంక లో చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. బౌద్ధమతం గొప్పతనం ను మరింత విస్తరించేలా ఇప్పటికే 10 సినిమాలు తీసినట్లు చెప్పారు. కింగ్ బుద్ధ చిత్రం ను భారీ బడ్జెట్ తో తీస్తున్నట్లు తెలిపారు. అన్ని అనుకూలిస్తే నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం వద్ద ప్రముఖ నటుడుతో సినిమా షూటింగ్ తీసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. వచ్చే బుద్ధ జయంతి నాటికి వంద బాషలలో సినిమాను రిలీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హాలీవుడ్ లో ఇండియా కు చెందిన డైరెక్టర్ సినీమా లు తీయటం చాలా అరుదు అన్నారు. నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం యెక్క విశిష్టత ను సినిమాలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాను ఇప్పటి వరకు 30 ఏళ్లలో 55 సినిమాలు తీసినట్లు పేర్కొన్నారు. బౌద్ధక్షేత్రం ను సందర్శించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, కోసూరి రాజాబాబు, బోయిన నరసింహారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం, సత్తుపల్లిలో ఆర్అండ్‌బీ అతిథి గృహాల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానం

### ఖమ్మంలో రూ.7.70 కోట్లతో 6 సూట్లు

### సత్తుపల్లిలో రూ.3.50 కోట్లతో 4 సూట్లు

### కల్లూరులోనూ అతిథి గృహ నిర్మాణానికి ప్రతిపాదనలు

### మెరుగైన ప్రభుత్వ వసతి సౌకర్యాల కల్పనే లక్ష్యం

# ఖమ్మం జిల్లా అభివృద్ధిలో మంత్రి తుమ్మల ముద్ర



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**
అభివృద్ధి పట్ల దూరదృష్టి.. ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి.. హామీలను ఆచరణలోకి తీసుకురావడంలో కార్యదక్షత.. ప్రాంత ప్రగతికి నిధులు సమకూర్చడంలో రాజకీయ చొరవ.. ఇవే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి! పదవులు మారినా.. శాఖలు మారినా.. ఖమ్మం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ఆయన అడుగులు సాగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన నుంచి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం వరకు ప్రతి అంశాన్నీ అభివృద్ధి దృక్పథంతో పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం, సత్తుపల్లిలో ఆర్అండ్‌బీ అతిథి గృహాల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించగా, వాటి ప్రక్రియ కొనసాగుతోంది. మరోవైపు కల్లూరులోనూ ఆధునిక వసతులతో నూతన అతిథి గృహం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు ప్రతిపాదనలకే పరిమితమైన పనులను ముందుకు తీసుకెళ్లడం.. మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొత్త సదుపాయాలను కల్పించడం.. జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేయడం ద్వారా తుమ్మల తన రాజకీయ అనుభవాన్ని ఆచరణలో చూపిస్తున్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు.. అక్కడి నుంచి కల్లూరు దాకా సాగుతున్న ఈ ప్రయత్నాలు జిల్లా మౌలిక వసతుల బలోపేతానికి మరో ముందడుగుగా నిలుస్తున్నాయి.

అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించడం, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వసతి సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఆర్అండ్‌బీ అతిథి గృహాల నిర్మాణంపై దృష్టి సారించారు. ఖమ్మం, సత్తుపల్లిలో నూతన అతిథి గృహాల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించగా, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరోవైపు కల్లూరులోనూ ఆధునిక హంగులతో ఆర్అండ్‌బీ అతిథి గృహం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మూడు ప్రాంతాల్లో ప్రభుత్వ వసతి సదుపాయాల విస్తరణకు మార్గం సుగమమవుతోంది.

జిల్లా కేంద్రంతో పాటు సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాలకు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పర్యటనలకు వస్తుంటారు. వారికి మెరుగైన వసతి కల్పించడంతో పాటు అధికారిక సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు అనుకూలమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పాత భవనాల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు.

**ఖమ్మంలో రూ.7.70 కోట్లతో ఆరు సూట్లు...**

ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించినది. దశాబ్దాలుగా ఎందరో ప్రముఖులకు ఆతిథ్యమిచ్చిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. గోడలకు పగుళ్లు, పైకప్పుల నుంచి నీటి లీకేజీలు, కాంక్రీటు పెచ్చులు ఊడిపడటం, గదుల్లో తేమ చేరడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. తలుపులు, కిటికీలు దెబ్బతినడంతో పాటు తరచూ మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ నేపథ్యంలో పాత భవనాన్ని తొలగించి, అదే స్థలంలో ఆరు సూట్లతో నూతన అతిథి గృహాన్ని నిర్మించాలని నిర్ణయించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో అధికారులు రూ.7.70 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2026 జనవరి 2న రూపొందించిన అంచనాలను ఖమ్మం ఆర్అండ్‌బీ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం. యాకోబ్ భవనాల విభాగం చీఫ్ ఇంజినీర్‌కు సమర్పించారు. అనంతరం జనవరి 13న చీఫ్ ఇంజినీర్ జి. రాజేశ్వర్‌రెడ్డి పరిపాలన అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం ఈ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే పెరిగిన నిర్మాణ వ్యయాలు, ఆధునిక సౌకర్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు వ్యయాన్ని రూ.10 కోట్లకు పెంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రక్రియలు పూర్తయిన అనంతరం నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

**సత్తుపల్లిలో రూ.3.50 కోట్లతో నాలుగు సూట్లు...**

సత్తుపల్లిలో నాలుగు సూట్లతో ఆధునిక ఆర్అండ్‌బీ అతిథి గృహాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు 2016లోనే ప్రారంభమయ్యాయి. తొలుత రూ.1.50 కోట్లతో నిర్మాణానికి అనుమతులు లభించగా, అనంతరం సవరించిన అంచనాల ప్రకారం రూ.3 కోట్లకు అనుమతులు మంజూరయ్యాయి. కాలక్రమంలో నిర్మాణ వ్యయాలు పెరగడంతో ప్రస్తుత అంచనాల ప్రకారం రూ.3.50 కోట్లతో టెండర్లు ఆహ్వానించారు.

తాజాగా నిర్మాణ వ్యయాన్ని రూ.5 కోట్లకు పెంచి, సవరించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ పెంపునకు సంబంధించి ప్రభుత్వ ఆమోదం ఇంకా రావాల్సి ఉంది. ఆమోదం లభించిన అనంతరం సవరించిన అంచనాలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టనున్నారు. దశాబ్దకాలంగా వివిధ దశల్లో కొనసాగుతున్న ఈ ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**కల్లూరులోనూ ఆధునిక భవనానికి ప్రతిపాదనలు...**

ఖమ్మం, సత్తుపల్లితో పాటు కల్లూరులోనూ ప్రభుత్వ వసతి సదుపాయాలను మెరుగుపరచాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయించారు. కల్లూరులో ఆర్అండ్‌బీ అతిథి గృహ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు ఆధునిక హంగులతో భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయి, అవసరమైన అనుమతులు లభిస్తే కల్లూరులోనూ మరో ఆధునిక ప్రభుత్వ వసతి భవనం అందుబాటులోకి రానుంది.

**పదవి ఏదైనా.. అభివృద్ధే లక్ష్యం!..**

రోడ్లు, భవనాలు సహా మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాంతీయ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ మంత్రి తుమ్మల ముందుకు సాగుతున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమైన సత్తుపల్లి తనిఖీ బంగళా ప్రతిపాదనకు ఇప్పుడు కార్యరూపం లభించే దిశగా అడుగులు పడుతుండటం, ఖమ్మం నగరంలోని పాత అతిథి గృహం స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు చేపట్టడం, కల్లూరులోనూ కొత్త నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించడం ఈ ప్రయత్నాల్లో భాగంగా కనిపిస్తున్నాయి.

ఈ మూడు ప్రాంతాల్లో ప్రణాళికలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే ప్రభుత్వ అధికారుల పర్యటనలు, ప్రజాప్రతినిధుల సందర్శనలు, అధికారిక సమావేశాలకు మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల బలోపేతానికి ఈ నిర్మాణాలు దోహదపడనున్నాయి.

# నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం





## పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులకు రూ. 4.26 కోట్లు మంజూరు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడి

## కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌పై చర్చలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**
జిల్లాలోని నేలకొండపల్లిలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి బౌద్ధ వారసత్వ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పురావస్తు కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణపై బౌద్ధ బిక్షువుల సలహాలు, సూచనలు స్వీకరించారు. అంతకుముందు బౌద్ధ ఉత్సవం సభలో వివిధ దేశాల బౌద్ధ భిక్షువులు ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బౌద్ధ ఉత్సవాల సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ,నేలకొండపల్లి తెలంగాణ లోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన బౌద్ధ పురావస్తు క్షేత్రాలలో ఒకటని చెప్పారు. ఇక్కడ గతంలో నిర్వహించిన పురావస్తు తవ్వకాల ద్వారా మహాస్తూపం, బౌద్ధ విహారాలు, సమావేశ మందిరాలు, ఇతర బౌద్ధ నిర్మాణాల అవశేషాలు వెలుగులోకి వచ్చాయన్నారు.పురావస్తు ఆధారాలు ప్రాచీన కాలంలో నేలకొండపల్లి ప్రముఖ బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లిందని తెలియజేస్తున్నాయని అన్నారు. ఈ చారిత్రక సంపదను శాస్త్రీయ పద్ధతిలో పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంతో పాటు, దేశవిదేశాల బౌద్ధ యాత్రికులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు.



ఇక్కడి బౌద్ధ క్షేత్రం బౌద్ధ ధర్మానికి గౌరవ సూచకంగా ఉండే విధంగా ఈ ప్రాజెక్టను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం పురావస్తు శాఖ సంచాలకులతో పాటు బౌద్ధ ధర్మ నిపుణులు శివనాగిరెడ్డి, రిటైర్డ్ ఐపీఎస్ ఉపేంద్ర రెడ్డి, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య తదితరులతో కూడిన ఒక నిపుణుల కమిటీ (కోర్ టీమ్)ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బౌద్ధ భిక్షువులు, నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించి వచ్చే ఒకటిన్నర సంవత్సరంలో నేలకొండపల్లిని అత్యున్నత బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని తెలిపారు. జీవనంలో గౌతమ బుద్ధుడు చూపిన మధ్యే మార్గం ద్వారానే మానవజాతి శాంతియుతంగా జీవించగలదని ఆయన చెప్పారు. అట్టి మహోన్నత జ్ఞానాన్ని అందించిన బౌద్ధ ధర్మ ప్రచారానికి ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశం లోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాల సరసన నేలకొండపల్లిని టాప్3 లో నిలపడమే లక్ష్యమని అన్నారు.

కార్యక్రమంలో హెరిటేజ్ తెలంగాణ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.2.50 కోట్ల వ్యయంతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు, సందర్శకుల మార్గాలు, ప్రాంగణ సుందరీకరణ, సమాచార సూచికలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారన్నారు.

రూ.1.76 కోట్ల వ్యయంతో ప్రాచీన బౌద్ధ విహారాలు, సమావేశ మందిరం, సంబంధిత పురావస్తు నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు అవసరమైన నిధులను వైటీపీఎస్, తెలంగాణ జెన్ కో ద్వారా సమకూర్చుకున్నట్లు చెప్పారు. పురావస్తు కట్టడాల అసలు నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ శైలి దెబ్బతినకుండా శాస్త్రీయ పరిరక్షణ పద్ధతుల్లో పనులను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఇక్కడి బౌద్ధ ఉత్సవాలకు విచ్చేసిన కంబోడియా, థాయ్‌లాండ్, భారత దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు నేలకొండపల్లి ప్రాచీన బౌద్ధ క్షేత్రం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత పై ఆసక్తి వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మహాస్తూపం, బౌద్ధ విహారాలు, ఇతర ప్రాచీన నిర్మాణాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, ప్రపంచ బౌద్ధ యాత్రికులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశం పై కార్యక్రమంలో ప్రత్యేక చర్చలు జరిగాయి. ఈచర్చల్లో హెరిటేజ్ తెలంగాణ శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు, పర్యాటక రంగ నిపుణులు, కన్సల్టెంట్లతోపాటు ఆంజనేయ రెడ్డి, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సలహాలు, సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపొందించే అంశం పై చర్చించారు. ఈ ప్రణాళికలో మహాస్తూపం పరిరక్షణ, బౌద్ధ విహారాల పునరుద్ధరణ, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, సందర్శకుల నిర్వహణ, ప్రాంగణ సుందరీకరణ, బౌద్ధ చరిత్రను వివరించే సమాచార వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ పివి. శ్రీనివాస రావు, హెరిటేజ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్లు డా. పి.నాగరాజు, ఎన్. నరసింగ్, సూపరింటెండెంట్.ఎ.రాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కే.రవిబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, హైదరాబాద్ ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డా. ఇ. శివనాగిరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ , నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, మండల కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, మైసా శంకర్, ఇరగదీన్ల నాగరాజు, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, కడియాల నరేష్, కోసూరి రాజాబాబు, నాగరాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, పురావస్తు పరిశోధకులు, పర్యాటక రంగ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల్లో నీటి యాజమాన్యంపై ప్రత్యేక దృష్టి

### వేసవిని తట్టుకునేలా ముందస్తు సాగునీటి చర్యలు చేపట్టాలి

### డ్రిప్ ఇరిగేషన్ తో నీటి పొదుపు

### మొక్కల సంరక్షణకు ప్రాధాన్యం

**ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 13 : (ప్రభాతవార్త)**
ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం లోటు ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయిల్‌పామ్ తోటల్లో నీటి యాజమాన్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ రైతులకు సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా మొక్కల పెరుగుదల, దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**డ్రిప్ ద్వారా నీటి పొదుపు**

ఆయిల్‌పామ్ తోటల్లో డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా మొక్కలకు అవసరమైన నీటిని అందించాలని సూచించారు. డ్రిప్ పైపులు, ఎమిటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తరచూ పరిశీలించాలి. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. మొక్కల వయస్సు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి తడులు ఇవ్వాలని పేర్కొన్నారు.

**తేమ సంరక్షణకు చర్యలు**

తోటల్లో నేల తేమ త్వరగా ఆవిరి కాకుండా మొక్కల మొదళ్ల చుట్టూ ఎండిన ఆయిల్‌పామ్ ఆకులు, ఇతర సేంద్రియ పదార్థాలతో మల్చింగ్ చేయాలి. కలుపు మొక్కలను నియంత్రించడంతోపాటు వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలి. నీటి నిల్వ గుంతలు, వ్యవసాయ కుంటల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలి.

కొత్తగా నాటిన మొక్కలు, తక్కువ వయస్సున్న తోటలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. డ్రిప్ పరికరాల నిర్వహణ, నీటి లభ్యత, మొక్కల ఆరోగ్య పరిస్థితులను రైతులు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆకులు వాడిపోవడం, మొక్కల పెరుగుదల మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా అధికారి సూచించారు.

**మల్చింగ్ చేయడం**

మొక్క మొదలు చుట్టూ కత్తిరించిన ఆకులు లేదా సేంద్రీయ జీవపదార్థంతో ఒక పొరగా కప్పడం వల్ల నేలలోని తేమ గణనీయంగా ఆదాఅవుతుంది. ఇది నేల సూక్ష్మ వాతావరణాన్ని చల్లబరుస్తుంది మరియు అనుత్పాదక నీటి నష్టాన్ని తగ్గిస్తుంది.

**అదనపు పొటాషియం మోతాదు వేయడం:**

అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడి ఉన్న కాలంలో తగినంత నీటిపారుదల లేకుండా అధికంగా ఎరువులు వేయకూడదు. అధిక బాష్ప పీడన లోటు (వీ పి డి) మరియు అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడిని ఎదుర్కొంటున్న తోటలలో, నీటి ఒత్తిడిని తట్టుకోవడానికి, ప్రతి చెట్టుకు ఇచ్చే సాధారణ నాలుగు విడతల పొటాషియం మోతాదులకు అదనంగా, మే లేదా జూన్ నెలలో 0.5 కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ను అదనపు మోతాదుగా అందించాలి.



**ఎరువుల యాజమాన్యం:**

తేమ కొరత ఉన్న పరిస్థితులలో, నేల ద్వారా అందించే ఎరువులు (తక్కువ ద్రావణీయత మరియు వేర్ల ద్వారా పోషకాలను గ్రహించడంలో పరిమితుల కారణంగా) వాటి సామర్థ్యాన్ని కోల్పోతాయి. వెందురి పద్ధతి ద్వారా ఫెర్టిగేషన్ చేసేటప్పుడు, వేసవి కాలంలో (మే మరియు జూన్) ఎకరానికి నెలకు 5310 కిలోల యూరియా, డి ఎ పి మరియు ఎం ఓ పి వాడాలి. ఆ తర్వాత మిగిలిన నెలల్లో 535 కిలోల సాధారణ మోతాదును అనుసరించాలి.

వాతావరణ హెచ్చరికలు, నేలలోని తేమ మరియు తెగుళ్ల వ్యాప్తిని క్రమం తప్పకుండా పర్యవేక్షించండి, ఎందుకంటే కరువు వలన ఒత్తిడికి గురైన మొక్కలు, తెగుళ్ళు మరియు వ్యాధులకు ఎక్కువగా గురవుతాయి. ఎల్ నినో ప్రభావంతో ముడిపడి ఉన్న రుతుపవనాల లోటు పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించడానికి వర్షపు నీటి సేకరణ, వ్యవసాయ చెరువులు మరియు రక్షణాత్మక నీటిపారుదల ప్రణాళికను ప్రోత్సహించండి.

ఆకులను కత్తిరించడం మానుకోవాలి: వేసవిలో ఆకులను తీవ్రంగా కత్తిరించడం మానుకోండి, ఎందుకంటే ఆకుల పరిణామం తగ్గడం వల్ల వేడి ఒత్తిడి పెరగవచ్చు. ప్రతి చెట్టుకు కనీసం 3035 క్రియాశీల ఆకులను ఉండేలా చూసుకోండి.

**తెగుళ్ల యాజమాన్యం:**

ఎల్ నినో పరిస్థితుల కారణంగా, విదేశీ తెల్లదోమల సముదాయం మరియు కొమ్ము పురుగు పురుగు వంటి ఇప్పటికే ఉన్న కీటకాల జీవ శాస్త్రం, మనుగడపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం మరియు పెరిగిన కనిష్ట ఉష్ణోగ్రతలు కలిసి, రుగోస్ స్పైరలింగ్ వైట్ ఫ్లై, బోండార్స్ నెస్టింగ్ వైట్ ఫై మరియు పామ్ నెస్టింగ్ వైట్ ఫై వంటి రసం పీల్చే కీటకాల వ్యాప్తిని మరియు తీవ్రతను పెంచుతాయి. రసం పీల్చే కీటకాలు, ఆకులను తినే పురుగులు, అలాగే వాటి సహజ శత్రువుల కాలానుగుణ వ్యాప్తి సరళిలో మార్పులు కూడా జరగవచ్చు.

**సిఫార్సులు**

కీటక తెగుళ్ళ ఉనికిని నిరంతరం పర్యవేక్షించాలి, ఐ సి ఏ ఆర్ హెచ్ ఓ పి ఆర్సిఫార్సు చేసిన యాజమాన్య పద్ధతులను పాటించాలి. అస్పెర్గిల్లస్ స్పీసీస్ ళ55 వంటి వాతావరణ మార్పులను తట్టుకోగల జీవ నియంత్రణ కారకాలను ఉపయోగించాలి.

**పరాగసంపర్కం చేసే వీవిల్స్ ప్రభావం:**

అధిక ఉష్ణోగ్రతల వల్ల పరాగ సంపర్కం చేసే వీవిల్ యొక్క జీవశాస్త్రం, మనుగడ, గతిశీలత మరియు విస్తరణ, ప్రతికూలంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఇది అంతిమంగా పరాగసంపర్కం సరిగ్గా జరగకపోవడానికి, తత్ఫలితంగా గెలలు విచ్ఛిన్నం కావడానికి దారితీస్తుంది. వీవిల్ యొక్క జీవశాస్త్రంపై మరియు మగ పుష్పగుచ్ఛాలు వికసించడంపై అధిక ఉష్ణోగ్రతల యొక్క ప్రతికూల ప్రభావాలు ఇప్పటికే నమోదు చేయబడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో, కొత్తగా స్థాపించబడిన మరియు ఒంటరి తోటలలో పరాగసంపర్కం చేసే వీవిల్ స్థిరనివాసం కూడా తగ్గే అవకాశం ఉంది.

**సిఫార్సులు**

పరాగ సంపర్కం చేసే పురుగులు మరియు ఆయిల్ పామ్ మొక్కలు రెండింటి పై వేడి ఒత్తిడిని తగ్గించడానికి, క్షేత్ర స్థాయిలో సాపేక్ష ఆర్ద్రతను (ఆర్ హెచ్) పెంచడానికి బిందు సేద్య వ్యవస్థలో అవుట్లెట్లను తెరిచి ఉంచాలి.

ఆయిల్ పామ్ తోటలలో వేడి ఒత్తిడిని తగ్గించడానికి, కోకో వంటి అంతర పంటలతో పాటు, సుబాబుల్ మరియు కాజురినా వంటి సరిహద్దు పంటలు/గాలి నిరోధకాలను ప్రోత్సహించాలి.

అధిక ఉష్ణోగ్రత మరియు భారీ వర్షపాతం ఉన్న సమయాల్లో పరాగసంపర్కం చేసే కీటకాలను వదలకుండా ఉండాలి.

**వ్యాధులపై ప్రభావం:**

ఎల్ నినో పరిస్థితులలో నెలకొని ఉన్న తేమ ఒత్తిడి కారణంగా ఆయిల్ పామ్ తోటలలో గానోడెర్మా ప్రేరిత కాండం కుళ్ళు (బి ఎస్ ఆర్) వ్యాధి అధికంగా సంభవించడానికి అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితులు వ్యాధికారక క్రిమి వ్యాప్తిని కూడా అధికం చేయవచ్చు.

**సిఫార్సులు**

ఐ సి ఏ ఆర్ ఐ ఐ ఓ పి ఆర్ వారు అభివృద్ధి చేసిన బి ఎస్ ఆర్ ప్రారంభ నిర్ధారణ కిట్ను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి. ట్రైకోడెర్మా కన్సార్టియంవాణిజ్యీకరణ మరియు భారీ స్థాయి ఉత్పత్తిని ప్రోత్సహించాలి.

**ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి:**

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయిల్‌పామ్ రైతులు నీటి యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని ఎం.వి. మధుసూదన్ కోరారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ, మొక్కలను అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడి నుంచి కాపాడుకోవాలని సూచించారు. సరైన సమయంలో సాగునీరు అందించడం, నేలలో తేమను సంరక్షించడం ద్వారా ఆయిల్‌పామ్ తోటల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

# సింగరేణి నిర్ణయాల పట్ల ఎమ్మెల్యే పాయం హర్షం

## ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలపై పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రకటించిన నిర్ణయాల పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 34 శాతం వాటాను శాశ్వత ఉద్యోగులకు దసరా బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికుల శ్రమకు తగిన గుర్తింపునివ్వడమేనని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా అర్హులైన ప్రతి శాశ్వత ఉద్యోగికి సగటున రూ. 1,53,912 బోనస్ లభిస్తుండగా, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 చొప్పున అందనుందని తెలిపారు.

అలాగే కార్మికుల ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించేలా సంస్థ నుంచే పన్ను చెల్లించాలని ఆదేశించడం, 15 రోజుల్లోగా పెండింగ్ కారుణ్య నియామకాలను పూర్తి చేయడం, నెహ్రూ హౌసింగ్ కాలనీల ద్వారా సొంతింటి కల నెరవేర్చడం, ఏరియా ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తేవడం వంటి నిర్ణయాలు కార్మిక కుటుంబాలకు ఆర్థిక, ఉద్యోగ భద్రతతో పాటు కొండంత భరోసానిస్తాయని ఆయన తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న జన్మదిన వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్13:**

మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగి జిల్లా అధ్యక్ష పదవిలో ఉన్న దేవి ప్రసన్న ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లుతూ మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు సారపు రాంరెడ్డి,. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు పొడుతూరి రవి, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, మండల పట్టణ నాయకులు కూచిపూడి బాబు, తుపూడి శ్రీను, సిరపు గణేష్ రెడ్డి, వార్డు సభ్యులు కొలపిన్ని మానస, ఊకే కృష్ణవేణి, చప్పిడి రామసుబ్రహ్మణ్యం, వెంకట్రావు, కోర్లకుంట అప్పారావు, బతుల శ్రీను, ఆదిలక్ష్మి, శ్యామల, స్వరూప, సరిత, నర్సమ్మ, నానాజీ, లవకుమార్, గుడికందుల ప్రసాద్, మునిగాల బిక్షం, శ్రీరామ్ పెద్దులు, లారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

## మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే సంబరాలు, అలాగే 20న జరగనున్న దసరా మహోత్సవం రామలీలా, సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా ప్రదర్శన ఏర్పాట్లపై స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గా రామచందర్ అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియంలో గ్రౌండ్ లెవలింగ్, లైటింగ్, తాగునీటి వసతులు కల్పించాలని, బతుకమ్మ నిమజ్జనం కోసం చెరువు వరకు సురక్షిత మార్గాన్ని సిద్ధం చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఎస్ఓ టూ జీఎం డి.వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడీ) సి.హెచ్.రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా ఇంజినీర్ వి.మధన్ నాయక్, కొండాపురం ఏజెంట్ జే.వేణు మాధవ్, ఓసీ ప్రాజెక్ట్ అధికారి ఈ.శ్రీనివాస్, డీజీఎంలు శ్రీకాంత్, శివప్రసాద్, డెప్యూటీ సీఎంఓ డాక్టర్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు పరిశీలించిన డీపీవో అనూష





**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా పారదర్శకంగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) అనూష అధికారులను ఆదేశించారు. అశ్వాపురం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలు, అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వితంతువులు, దివ్యాంగులతో నేరుగా మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీవో అనూష మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. సాంకేతిక సమస్యలు లేదా ధ్రువపత్రాల లోపాల కారణంగా అర్హులు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ముత్యాలరావు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు




## పంట రుణాలను గడువులోగా రెన్యువల్ చేసుకోవాలి



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

మణుగూరు మండలంలోని గుట్టమల్లారం రైతువేదికలో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్ బీ ఐ బందారుగూడెం బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ డి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పంట రుణాలను గడువులోగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సకాలంలో రెన్యువల్ చేసుకోవడం వల్ల వ్యవసాయ పెట్టుబడులకు రుణం కొనసాగడంతో పాటు, వడ్డీ రాయితీలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుతాయని తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు మాట్లాడుతూ యాసంగిలో ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పప్పుధాన్య పంటలను సాగు చేసి, ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు కొండ్రు మల్లేష్, బ్యాంకు ఉద్యోగి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు రంగురంగుల పూలతో ఏర్పాటుచేసిన బతుకమ్మలతో ఆడిపాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ టి.ఎన్. జ్యోతిరాణి, ఏటీవోలు ఎం. శ్రీనివాసరావు, జి.వి. కృష్ణారావు, ఎ. నర్సయ్య, వేణుగోపాల్ నాయుడు, సీనియర్ అసిస్టెంట్ సాధన, ఏటీసీ మాస్టర్ ట్రైనర్స్ పూర్ణచంద్రరావు, కార్తికేయలతో పాటు ఐటీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా ఇవ్వాలి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ. 5,500 లాభాల వాటా ప్రకటించడం దారుణమని, ప్రభుత్వం, యాజమాన్యం పునరాలోచించి 10 శాతం వాటా ఇవ్వాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా శ్రమిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష తగదన్నారు. సంస్థ సాధించిన రూ. 1,754 కోట్ల నికర లాభాలలో పర్మినెంట్ కార్మికులకు 34శాతం ప్రకటించడం సంతోషకరమే అయినప్పటికీ, కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

# ఫారెస్ట్ గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు

**సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు**

**చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర,**

ఇల్లెందు అర్బన్,అక్టోబర్ 13, ప్రభాతవార్త:



ఈనెల20నజరుపుకోనున్న దసరాపండుగను పురస్కరించుకొని మున్సిపల్ ఆధ్వర్యం లో ఫారెస్ట్ గ్రౌండ్ లో పెద్దఎత్తున ఉత్సవాలునిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర,కమిషనర్ సందీప్ లు తెలిపారు.మంగళ వారం ఫారెస్ట్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ 2014 కు ముందు ఫారెస్ట్ గ్రౌండ్ లోనే అప్పటి పాలక వర్గాలు దసరా ఉత్సవాలు జరిపేవారని,అధికారం లో ఉన్న బి ఆర్ ఎస్ పాలక వర్గం జె కే గ్రౌండ్ కు మార్చారని గుర్తు చేశారు.ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని తమ పాలక వర్గం ఫారెస్ట్ గ్రౌండ్ లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కని విని ఎరగని రీతిలో దసరా ఉత్సవాలుఉండబోతున్నాయని, ఒకేరోజు నిర్వహించే వేడుకల్లోసాంప్రదాయబద్ధంగా జమీ పూజ రావణ దాహనంతో పాటు, జబర్దస్త్ కళాకారుల వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొనేందుకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. యువతను, విద్యార్థులను చిన్నారులను మహిళలను అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే సాంప్రదాయ సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫారెస్ట్ గ్రౌండ్లో ఉత్సవాలు నిర్వహించేందుకు కృషిచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే కోరం కనకయ్య, అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డి ఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయంచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**5,500 మాత్రమే లాభాల**

**వాటా ప్రకటించడం దారుణం**

ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త




:ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టియుసిఐ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం ఇల్లందు సింగరేణి జెకె సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కేవలం 5,500 రూపాయలు లాభాల వాటా ప్రకటించి చేతులు దులుపుకోవడం దారుణమని, వెంటనే సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం పునరాలోచన చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాలవాటాప్రకటించాలన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా పనిచేస్తూ, సంస్థలాభాలలోభాగస్వామ్యం అవుతున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపటం దారుణం అన్నారు. సంస్థ లాభాలు రావడానికి కారణం కాంట్రాక్టు కార్మికులే అన్నారు. ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే వేతనం తోటి సుమారు పదిమంది కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని వారినీ శ్రమ దోపిడీ చేయడం వల్లనే సింగరేణికి లాభాలు వస్తున్నాయనీ అన్నారు. ఈలాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులను విస్మరించడందారుణమన్నారు. సింగరేణికి నికర లాభం 1754 కోట్లు వచ్చినట్లు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం ప్రకటించి, నికర లాభాలలో పర్మినెంట్ కార్మికులకు 34 శాతం అనగా ఒక్కొక్క కార్మికుడికి 1, 53, 912 రూపాయలుగా ప్రకటించిందన్నారు. వారికి 34 శాతం ప్రకటించడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 5,500 రూపాయలు ప్రకటించి చేతులు దులుపుకోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పునరాలోచన చేసి లాభాలకు కారకులైన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు నికర లాభాలలో 10 శాతం లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో, తరుణ్ లింగమూర్తి, రాజేశ్వరి జమున గంగ దుర్గమ్మ విజయ సైదా కిరణ్ లీలావతి షర్మిల మంజు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# పొన్నెకల్లులో లో వోల్టేజి సమస్య పరిష్కారం

కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



: పొన్నెకల్లు గ్రామం లో మధ్య బజార్లో చాలా రోజుల నుండి లో వోల్టేజ్ సమస్యతో తరచూ ఇళ్లల్లో లైట్లు,టీవీలు కాలిపోతున్నా యి.దీంతో లో వోల్టేజీ సమస్యను సర్పంచ్,ఉప సర్పంచ్ కొత్త లింగాలు ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా స్పం దించిన ఏఈ 25 కేవీ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను మంగ ళవారం ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు . 25 కే.వి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభ కార్య క్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏర్పా టు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ వలన ఇళ్లలోకి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని , పలు గృహములలో విద్యుత్ సమస్యతో బాధపడుతున్న వారికి సమస్య తీరిందని పేర్కొన్నారు. పంటలకు కూడా నాణ్యమైన త్రీఫేస్ ఉచిత కరెంటు నిరంతరం సరఫరా జరుగుతుం దని ఎక్కడ లో వోల్టేజ్ ఉన్న అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి రైతుల ఇక్కట్లను ప్రభుత్వం నివారిస్తున్నట్లు తెలిపారు.ఎల్ నినో ప్రభావం వలన ప్రజలు కరెంటు ను పొదుపుగా వాడుకోవా లని కోరారు. గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ సిబ్బందికి గ్రామస్తు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ భూమిక,ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు,లైన్ ఇన్స్పెక్టర్ మధు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్ ,పాలకవర్గ సభ్యులు కూరాకుల మల్లేష్,ఆలేటి రజిత కిరణ్,విద్యుత్ సిబ్బం ది రాజుల వెంకన్న,బద్రు నాయక్, జిల్లా తెలుగు యువత నాయకులు నూకల శ్రావణ్, చిలుముల వెంకటరెడ్డి, నూకల వెంకన్న, బోరి గొర్ల నవీన్, దండుగుల కర్ణ, సత్యం, ఉపేందర్ , పొనుగోటి నాగేశ్వరరావు, శ్రీరామ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




## నాగులవంచ రామాలయం సెంటర్‌లో మహా అన్నదానం.



..చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 13..

మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారుప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, భవానీ దీక్ష మాలధారులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పండుగ వేళ భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. భక్తులు, గ్రామస్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి పాల్గొన్న ప్రముఖులు, దేవస్థాన ధర్మకర్తలు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ నారగాని రాంబాయి, మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు అలాగే దేవస్థాన ధర్మకర్తలు దిటుకూరి శిరీష, వేగిరం పాండురంగాచారి, పాడిశాల మైసయ్య, వేముల కృష్ణ, వేజా మంగయ్య, సిరిసాని రమణప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫణీహారం వెంకట రమణాచార్యులు, అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నారగాని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, నెల్లూరి రమేష్, రౌత్ అప్పారావు, , కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు, నన్నక నాగేశ్వరరావు, సిలువేరు సైదులు, తన్నీరు నరసింహారావు, ఆలస్యం శీను, కోలేటి పెద్ద బ్రహ్మం, చిన్న బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## ముచ్చర్ల లో వైద్య శిబిరం

కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :





కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న రోగులకు పరీక్షలు చేసి ఆరోగ్యపరమైన పలు సూచనలు చేశారు.వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సందర్శించారు.ఈ వైద్య శిబిరం లో పల్లె దవాఖానా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డ్రైడే కార్యక్ర మంలో సర్పంచ్ లూసీ పాల్గొని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ,పల్లె దవాఖాన సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**అఖిల భారత కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయాలి**

మధిర అక్టోబర్ 13 ప్రభాతవార్త

రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ మహాసభలను తెలంగాణలో విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు.మధిర బోడేపుడి భవన్‌లో మంగళవారం జరిగిన సీపీఎం మధిర డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐదు రోజులపాటు జరిగే మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రైతుల అప్పుల భారం తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పంటలను రక్షించడం, రైతులపై వేధింపులను నివారించడం వంటి అంశాలపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, మహాసభలను జయప్రదం చేయడానికి రైతులు, రైతు కుటుంబాల సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




# 365 కలిశములతో సాముహిక పూజలు

**శ్రీ మాంగల్యగౌరి దేవి అవతారంలో అమ్మవారు**

**వైభవంగా శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కల్యాణం**

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త: 51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 3వ రోజు మంగళవారం అమ్మవారు భక్తులకు శ్రీ మాంగల్యగౌరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి సుగంధ ద్రవ్యములతో 365



కలిశములతో అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహావాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో నిమజ్జనం చేశారు. రాత్రి ఆలయంలో శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మీహుతిత్స వాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిపారు. భక్తులు అనేక మంది పాల్గొని కల్యాణ వేడుకను తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ముష్టిబండలో 181 టేకు దుంగలు స్వాధీనం

**అక్రమంగా నరికిన టేకు చెట్ల కలప పట్టివేత**

**అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు..**

**దమ్మపేట అటవీ శాఖ అధికారుల చర్యలు**

దమ్మపేట, రూరల్ అక్టోబర్ అక్టోబర్ 13:



దమ్మపేట అటవీ రేంజ్ పరిధిలో అక్రమంగా నరికివేసి దాచిన 181 టేకు దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముష్టిబండ గ్రామ పంచాయతీ శివారులోని ఓ పామాయిల్ తోటలో టేకు కలపను అక్రమంగా దాచినట్లు గుర్తించి ఈ చర్యలు చేపట్టారు. అటవీ శాఖ కమాండ్ కంట్రోల్ ద్వారా అందిన సమాచారం మేరకు అక్టోబర్ 12న దమ్మపేట రేంజ్, దమ్మపేట సెక్షన్ పరిధిలోని ముష్టిబండ బీట్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. పొలం గట్టుపై ఉన్న టేకు చెట్లను నరికి, వాటి దుంగలను చేనులో దాచినట్లు గుర్తించారు. వెంటనే స్పందించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ముష్టిబండ బీట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ), సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి కలపను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న 181 టేకు దుంగల ఘనపరిమాణం మొత్తం 4.616 క్యూబిక్ మీటర్లుగా నమోదు చేశారు. ఈ ఘటనపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లను నరికివేయడం, అటవీ సంపదను ధ్వంసం చేయడం వంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. అటవీ సంపద పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రజా గొంతుక మంజుల మృతి బాధాకరం: కూనంనేని

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త: నిబద్ధత, సేవాభావంతో ప్రజా సమస్యలపై పోరాడిన నాయకురాలు, జర్నలిస్టు మంజుల మృతి బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పీడీఎస్‌యూలో సుదీర్ఘకాలం పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. ఆమె మృతి ఉద్యమ రంగానికి తీరని లోటని పేర్కొంటూ భర్త జంపన్న, కుమారుడు, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సైతం మంజుల మృతికి సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా ప్రజల గొంతుకగా నిలిచిన ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

## పాములేరు వంతెనకు ప్రత్యామ్నాయం

**శరవేగంగా డైవర్షన్ పనులు!**

ములకలపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాజుపేట శివారులోని పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారిపై పాములేరు వాగుపై ఉన్న వంతెన కూలిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన కూలినప్పటి నుంచి రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన ఓ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందడంతో సమస్య తీవ్రత మరింత పెరిగింది. ఈ సమస్యను స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల అంజి ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో రూ.60 లక్షల వ్యయంతో సైడ్ డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ నెల 5వ తేదీన డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దసరా పండుగ నాటికి పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డైవర్షన్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారిపై ప్రయాణించే ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రాకపోకలు సాఫీగా సాగడంతో పాటు ప్రమాదాల ముప్పు తగ్గే అవకాశం ఉంది. పనులను త్వరితగతిన పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

## దుమ్ముగూడెంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి



ప్రసన్న జన్మదినాన్ని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కా ర్యా ల యం లో లక్ష్మీ నగరం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిలక వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ దేవి ప్రసన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శీరపు అప్పల రెడ్డి సర్పంచులు మట్ట వెంకటేశ్వరరావు కంగాల వెంకటేష్ సీనియర్ నాయకులు గద్దం బాలాజీ కెల్లా శేఖర్ సందీప్ రెడ్డి గద్దం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణా దేవి అలంకరణలో అమ్మవారు

**భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**

దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు



చేసిన మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ క్రమంలో 3వ రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణా దేవి అలంకరణ లో దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. సామూహిక లలిత సహస్ర పారాయణం వైభవోపేతంగా జరిపారు. కాగా అమ్మవారిని పలువురు దర్శించుకొని పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు మెచ్చు రాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో 'జీ తెలుగు' ఆధ్వర్యంలో నిర్వహించిన"గురు వందనం2026" కార్యక్రమంలో మెచ్చు రాణి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేశవరావు, తెలంగాణ ప్రభుత్వం ముఖ్య సలహాదారులు, ఎంపి ఈటల రాజేంద్ర, ఎమ్మెల్యే హరీష్ రావులు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారం పొందిన ఆమెను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయురాలు జిల్లా స్థాయిలో గుర్తింపు పొంది అవార్డు అందుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. మెచ్చు రాణి మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే జారె ఆకాంక్షి ంచారు.



# ఆయిల్ ఫామ్‌పై రైతుల ఆసక్తి

## మండల వ్యాప్తంగా విస్తరిస్తున్న సాగు

కారేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త



సింగరేణి మండలంలోఆయిల్పామ్ సాగువైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఉద్యానశాఖ అధికారులు రైతుల్లో ఆయిల్పామ్ సాగుపై అవగాహన పెంచుతూ వస్తున్నారు. ప్రస్తుతం మండలంలో 500 ఎకరాల్లో సాగు చేస్తుండగా, ఈ ఏడాది మరో 400ఎకరాల్లో సాగు చేసేలా లక్ష్యం పెట్టుకున్నారు. మండలంలో ఆయిల్పామ్ సాగుకు కొన్ని ప్రాంతాల్లో అనువైన



భూములు ఉండటం, అధికారులు సైతం రైతుల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం మూలంగా సాగు ఏటేటా పెరుగుతూ వస్తోంది. మండలంలో మొదటిసారి సాగు చేసిన పంట కూడా చేతికొస్తుం డటం వల్ల రైతులు ఆయిల్పామ్ సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా సాగుకు వివిధ రకాల రాయితీలు ఇస్తుండటం వల్ల రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది.వరి, పత్తి ఇతర పంటల సాగుకు ఖర్చు పెరగడం, తీరా దిగుబడి వచ్చాక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే నేటికీ కాంటాలు కాకపోవడం, అకా వర్షాలతో పంట నీటి పాలవుతుందనే ఆవేదనలో రైతులు ఉన్నారు. ఈ క్రమంలో పెట్టుబడి తక్కువగా ఉండటంతో పాటు చీడ పీడల బాధలు లేని, సులభతరహా సాగు ఉన్న ఆయిల్పామ్ సాగుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. కొన్నేళ్లుగా ఆయిల్పామ్ సాగు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వాలు రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. దీంతో ఆయిల్పామ్ సాగు చేసేందుకు ఆసక్తి చూపే రైతులు ఏటా పెరుగుతున్నారు.

2022లో సాగు ప్రారంభించిన పంటలు గతేడాది నుంచి కోత దశలో ఉన్నాయి. అది కాకుండా అధికారులు కూడా వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్పామ్ సాగు చేయాలని అవగాహన కల్పిస్తున్న తరుణంలో రైతులు మొగ్గుచూపుతున్నారు.సింగరేణి గ్రామంలో మొదటిసారిగా ఐదు సంవత్సరాల క్రితం ముక్కా మహేష్ రైతు తనకున్న సాగులో పామాయిల్ తోట వేశాడు. ఆ తర్వాత మండలంలోని రైతులు 2026 వరకు 60 మంది పామాయిల్ పంటను వేశారు. పామాయిల్ పంటను కోతుల బెడద ఉండదు.జిల్లా మండలం వ్యాప్తంగా రైతులు ఇప్పటికే 176 మంది రైతులు సుమారు 500 ఎకరాలకు పైగా ఆయిల్పామ్ సాగు చేస్తున్నారు. సంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలిక ఆదాయాన్ని అందించే పంటలపై రైతులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఆయిల్పామ్ సాగు విస్తరిస్తోంది.

అంతర పంటలుగా కూరగాయల సాగు... ఆయిల్పామ్ మొక్కలు నాటిన మూడేళ్ల వరకు ఎలాంటి దిగుబడి రాదు. దీంతో రైతులు చెట్ల మధ్యలో ఉన్న స్థలాల్లో అంతర పంటలను సాగు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. దీంట్లో భాగంగా కూరగాయల సాగులో బెండ, కాకర, టమాట, బీర, వంకాయతో పాటు ఇతర కూరగాయలు సాగు చేసుకోవడానికి వీలుంటుదని ఉద్యానవనశాఖ అధికారులు చెబుతున్నారు. పంట నాటిన నాలుగేళ్ల వరకు ఇతర అంతర పంటలతో ఆదాయం పొందే అవకాశం కూడా ఉంటుండటంతో ఆయిల్పామ్ సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతు సూరపరెడ్డి విష్ణువర్ధన్రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్పామ్ తోటను సోమవారం ఉద్యానవన శాఖ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ముదిగొండ శ్రావణి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరైతులు సుస్థిరమైన ఆదాయం కోసం ఆయిల్మ్ సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. వరి, పత్తి పంటల సాగు అధికంగా పెట్టుబడి అవుతుందని. పంట చేతికొచ్చే సమయంలో అనేక కష్టాలు పడే అవకాశం ఉంటుందన్నారు. ఆయిల్పామ్ సాగుతో మూడేళ్లు కష్టపడితే 30ఏళ్ల వరకు నికరంగా ఏడాదికి రూ.3 లక్షలకుపైగా ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. సాగుకు ప్రభుత్వం కూడా పలు రాయితీలు కల్పిస్తుందన్నారు. వంట నూనెల ధరలు పెరగడంతో వీటికి డిమాండ్ అధికంగా ఉందన్నారు. రైతులు ఇందుకోసం అధికంగా ఆయిల్పామ్ వైపు మొగ్గుచూపి అధిక లాభాలు గడించవచ్చన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గామాత

కారేపల్లి, అక్టోబర్ 13: ప్రభాతవార్త



సింగరేణి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.పలువురు దంపతులు మండపాల్లో పీటలపై కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సర్పంచ్‌ను పరామర్శించిన మండల సర్పంచులు....

కారేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాటిమీద గుంపు గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ సుజాత సంతోష్‌ను మండల సర్పంచులు పరామర్శించారు. గాదెపాడు సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచులు ఆమె నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రాందాస్ వీడియో కాల్ ద్వారా సుజాత సంతోష్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సూర్య తండా సర్పంచ్, మండల సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షుడు బానోత్ రాందాస్ నాయక్, ఉపాధ్యక్షుడు మోతి వీరస్వామి, పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మ వీరభద్రు, గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ జాతర ప్రాంతాన్ని పరిశీలించిన సీఐ

### 20 నుంచి జాతర .. ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

కారేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త



సింగరేణి ప్రాంతంలో అతి పెద్ద జాతర కోటమైసమ్మ జాతర ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కోటమైసమ్మ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సింగరేణి సీఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపి లు జాతర జరిగే శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయ పరిసరాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ కు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా



ముందస్తుగానే ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వెంకటయ్య లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో జాతర విజయవంతానికి కృషి చేస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా లలిత్ సాయి, ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, భైరవభట్ల సాయిరాం




## శ్రీ గాయత్రీ దేవి అమ్మవారిగా దివ్య దర్శనం



.ఏన్కూరు,అక్టోబర్ 12, ప్రభాత వార్త

ఏనుకూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం ప్రాంగణంలో..డాక్టర్ నరసయ్య ఆసు పత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ఐండవ రో జు శ్రీ కనకదుర్గ అమ్మవారిని..శ్రీ గాయత్రీ దేవి అమ్మవారిగా భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు.ఉదయం ఆయా ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన..పూజలు నిర్వహించారు.ఈ కుంకుమార్చన పూజకు వేద పం డితులు మంత్రోచ్ఛరణాల మధ్య భక్తులు కుంకుమ పూజలు చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.కాలచక్రాన్ని..తన సంచారాన్ని నడిపించేవారు సూర్యుడు..చండ మార్తాండ..మండల మధ్యలో సూర్యునికి అధిష్ట శ్రీ అయి సూర్యుడికి సప్త స్ఫూర్తాలను కలిగించే చిన్నయి..చైతన్య స్వరూపిని గాయత్రి మాత సకల జగత్తు ను నియంతంగా నడిపేది ధర్మం.అందరికీ ధర్మదేవత గాయత్రీ దేవి అమ్మవారి విశిష్ట తను గురించి వేద పండితులు భక్తులకు వివరించారు. సాయంత్రం ఆయా ప్రాంగణాలలో మహిళలు బతుకమ్మలు పేర్చి..టపాటలు పాడుతూకో లాట న్యూత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలుపా ల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదానం



"వైరా టౌన్ అక్టోబర్ 13 (ప్రభాతవార్త)

వైరా 13వ వార్డులో శివశంకర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కలిసి ప్రారంభించారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేచర్ల రామారావుతో పాటు శివశంకర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దపల్లి రఘు, దేవరకొండ కిరణ్, బుడిగి శ్రీకాంత్, పెద్దపల్లి రాము, మిరియాల రవి కిరణ్, పొన్నాడ కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ

కారేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు అన్నారు గేట్ కారేపల్లి గ్రామంలో మంగళవారం మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని అభివర్ణించారు. వివాహిత ఆడపడుచులు పుట్టింటికి వచ్చి తల్లిదండ్రులు, అన్నదమ్ములు, చిన్ననాటి స్నేహితులతో కలిసి బతుకమ్మ జరుపుకోవడం తెలంగాణ గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. బతుకమ్మలో ఉపయోగించే తంగేడు, గునుగు, బంతి తదితర పూలకు సంప్రదాయ ఔషధ ప్రాధాన్యం ఉందని, వాటిని చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా నీరు శుద్ధి అవుతుందని తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు మహిళల ఐక్యతను, కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు తెలంగాణ జానపద సంస్కృతిని భావితరాలకు అందిస్తాయని అన్నారు."

# సింగరేణి కార్మికులకు శుభవార్త

**లాభాల వాటా కింద రూ 1,754 కోట్లు ప్రకటన**

**ఒక్కో కార్మికుడికి సగటున్న లక్ష 54 వేల రూపాయలు**

**కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5,500 బోనస్**

**కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయూసీ నేతలు జనక్ ప్రసాద్, కోటేశ్వరావులు**

సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా శుభవార్త తెలిపింది.సింగరేణిలాభాలవాటా కింద దసరా పండగ ముందు ప్రతి సంవత్సరంలాగా ఈ ఏడాది కూడా కార్మికులకు 34 శాతం, వాటా కింద రూ 1, 754 కోట్లు, ఒక్కో కార్మికుడికి సగటున్న లక్షా 54వేల రూపాయలు పంపిణీ చేయటానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి రూ 5,500 లుఅందించే



విధంగా ప్రభుత్వం ప్రకటించింది. సింగరేణి కార్మికుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ, కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అందుకు ఐఎన్టీయూసీ నాయకుడు జనక్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం శాసనసభలో ఎమ్మెల్యే ప్రస్తావించటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని ఈసందర్భంగాకోటేశ్వరరావు అన్నారు. ఈ దిగువ తెలిపినవి ప్రభుత్వము కార్మికులకు కీలక ప్రయోజనాలు ప్రకటించింది. సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా కింద రూ 1, 754 కోట్లు ఒక్కొక్క కార్మికుడికి సగటున లక్ష 54 వేలు అందే అవకాశం, అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కో కార్మికులకు రూ 5,500 లు ప్రత్యేక ఆర్థిక ప్రయోజనం, సొంత ఇంటి కల, పన్ను మినహాయింపు, మారుపేరులతో సంవత్సరాలు తరబడి ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్య శాశ్వత పరిష్కారం, డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా తిరిగి ఉద్యోగం లోకి తీసుకునే అవకాశం, పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలు 15 రోజుల్లో చర్యలు తీసుకునే లాగా, వైద్య సేవలు మెరుగుదల ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా ఏరియా ఆసుపత్రిలోనే వైద్య సౌకర్యాలు తీసుకునేటట్లు, క్వార్టర్లు కాలనీ అభివృద్ధి తదితర వాటిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని ఏరియా ఉపాధ్యక్షులు కోటేశ్వరావు తెలిపారు.




# శరన్నవరాత్రి ఉత్సవాలకు టిజిఐడిసి చైర్మన్ మువ్వా కి ఆహ్వానం

కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త



కల్లూరు పట్టణం లోని మున్సిపాలిటీ పరిధిలోని మధిర రోడ్డులో గల గుర్రం పెద్ద శ్రీనివాసరావు ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరగబోయే ఈ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాల్సిందిగా టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ను ఆర్యవైశ్య సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# శ్రామిక రాజ్యం స్థాపన కోసం విప్లవకర కమ్యూనిస్టు పార్టీ అవసరం

**మాస్ లైన్రాష్ట్రనాయకులు కె .రమ,ఎం.కృష్ణ**

సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త

కార్మిక, రైతాంగ వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే సరైన మార్క్సిస్టు సిద్ధాంతం కలిగిన విప్లవకర కమ్యూనిస్టు పార్టీ అవసరమని సీపీఐ ( ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకురాలు కె.రమఅన్నారు.మంగళవారం సత్తుపల్లిలో పార్టీ రాష్ట్ర నాయకులుజి.రామయ్య,ముద్దా బిక్షం అధ్యక్షతన జరిగిన మాస్ లైన్ పార్టీ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో మూడో రోజు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం పని విధానం,వర్గం కులం శాస్త్రీయ దృక్పథం అంశాలపై కె.రమ,ఎం.కృష్ణ ప్రసంగించారు. ఈ తరగతులకు రాష్ట్రంలోని 15 జిల్లాల నుంచి 200 మందికార్యకర్తలుహాజరయ్యారు.ఈ




సందర్భంగా రమ,కృష్ణ మాట్లాడుతూ పాత నిరంకుశ వర్గాన్ని కూల్చివేసి కొత్త రాజ్యాంగ యంత్రాన్ని ఏర్పాటు చేసినప్పుడే శ్రామిక రాజ్యం ఏర్పడుతుందని అన్నారు. సోషలిస్టు రాజ్య స్థాపన కోసం దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీల మధ్య సిద్ధాంత ఐక్యత అవసరమని, సిద్ధాంత ఐక్యత లేకపోతే ముఠాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఆచరణ, చర్చల ద్వారా ఐక్యత ఏర్పడాలని సూచించారు.భారత దేశంలో అనాదిగా ఉన్న వర్ణ వ్యవస్థ మూలంగా వృత్తుల ఆధారంగాకులంఏర్పడిందని, కులం ప్రాతిపదికంగానే కొన్ని కులాలకు ఆస్తి లేకుండా పోయిందన్నారు. కులాన్ని వర్గంలో ఒక భాగంగా చూడాలన్నారు. పాలకులు కులం, మతం పేరుతో శ్రామిక వర్గ ప్రజలను విడదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందే క్రమంలో ఉత్పత్తి సంబంధాల్లో వచ్చే మార్పులు ద్వారానే కులం ధ్వంసం అవుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గుమ్మడి నరసయ్య, కెచ్చల రంగారెడ్డి,గోకినేపల్లి వెంకటేశ్వర రావు, సీవై పుల్లయ్య,ఆవుల అశోక్, కె.కల్పన,జి.లలిత,క హకలకుంట రవి, అమర్లపూడి రాము,జి. ప్రభాకర్,నూపా భాస్కర్, గంటా శ్రీనివాసరావు, లాజర్, అమర్లపూడి శరత్ కాటినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పూల బతుకమ్మలతో వేడుకల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి ంచుకుంటూ పండుగలను సమిష్టిగా నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, మహిళల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు జిల్లెల్ల స్వాతి ప్రభాకర్ రెడ్డి, బీరెల్లి మాధవ్, యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు గారు , రాధా ఖమ్మంపాటి వీరస్వామి గారు , మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ గారు మండల అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు ఉస్మాన్ , మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందర్ రావు, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డు అధికారులు సరోజిని, తనుజ, సుధారాణి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు



# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారంఏర్పాటు చేసిన సత్తుపల్లి పట్టణ, మండల, వేంసూరు మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఎల్ నినో ప్రభావంతోఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని రైతులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన సహాయ చర్యలుతక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులను ఆదుకుని అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో అసంతృప్తి నెలకొందని, ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో



ప్రభుత్వం విఫలమైందనివిమర్శించారు.ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, కరువు ముప్పును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. కరువు మండలాల ప్రకటన, ఉపాధి హామీ పనిదినాల పెంపు వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులకు, గ్రామీణ ప్రజలకు అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ, కేటీపీఎస్, మణుగూరు థర్మల్ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సింగరేణి బొగ్గు వ్యవహారంపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర డిమాండ్ చేశారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో సమన్వయంతోపనిచేయాలని సండ్ర సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరుఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, పార్టీ నాయకులు హరికృష్ణ రెడ్డి, దొడ్డ శంకర్రావు, షేక్ షేంద్ పాషా, వల్లభనేని పవన్, మల్లూరు అంకం రాజు, అనిల్, రఘు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటిలో బోరు నీరు కలపడంతో కలుసితమౌమతున్న త్రాగునీరు.

### ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని మాత్రమే సరఫరా చేయాలి

తిరుమలాయపాలెం ప్రభాత వార్త

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న తాగునీటి విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా రావాల్సిన మంచినీటిలో ఉప్పు శాతం అధికంగా ఉన్న బోరు నీటిని కలిపి సరఫరా చేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని నీటిని ప్రజలు తాగడం వల్ల కడుపులో ప్రేగులకి సంబంధిత వ్యాధులు, చర్మ సమస్యలు, మూత్రపిండాలపై అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తూన్నారు . ఈ నీటిని తాగడానికి మాత్రమే కాకుండా, ఇంట్లో బట్టలు ఉతకడానికి, వంట చేయడానికి, భోజన పాత్రలు శుభ్రం చేయడానికి కూడా ఉపయోగిస్తున్నారు. ఉప్పు శాతం అధికంగా ఉన్న నీటితో బట్టలు పాడవడం, పాత్రలపై మురికి పేరుకుపోవడం,జరుగుతుందని , త్రాగునీరు, వంటనీరు, గృహ అవసరాల నీరు



ప్రజల ఆరోగ్య , జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న అంశాలు. ఈ సమస్యను అధికారులు సాధారణ సమస్యగా కాకుండా ప్రజారోగ్య సమస్యగా పరిగణించాలని . గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. ప్రతి నెలా నీటి సరఫరాపై గ్రామపంచాయతీ నుంచి మిషన్ భగీరథ సిబ్బంది సంతకాలు తీసుకుంటున్నారు , కానీ సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను పరీక్షిస్తున్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇకనైనా అధికారులు వెంటనే నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షించాలి. పరీక్షా ఫలితాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి. బోరు నీటిని కలిపి సరఫరా చేయడం పూర్తిగా నిలిపివేసి, బోరు మోటారును ఆపాలి. ట్యాంక్ ద్వారా మిషన్ భగీరథ మంచినీటిని మాత్రమే ప్రజలకు అందించాలి. అలాగే గ్రామపంచాయతీ సమీపంలోని బోరు మోటారుకు విద్యుత్ మీటరు లేదు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే తనిఖీ చేయాలి. విద్యుత్ వృథా జరుగుతోందా, అనధికారికంగా వినియోగిస్తున్నారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, బోరు నీటిని కలపడం నిలిపివేసి, మిషన్ భగీరథ మంచినీటిని మాత్రమే సరఫరా చేయాలి. నీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల తరఫున మరింత తీవ్రంగా పోరాటం చేపడతామని పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే హెచ్చరించారు.




## సాగులో ఉన్న వరి పంటను కాపాడేందుకు సాగునీరు సరఫరా

**14 నుంచి 18 వరకు పాలేరు పాత కాలువకు నీరు సరఫరా**

**చుక్కనీరు వృధా కాకుండా పర్యవేక్షణకు కమిటి ఏర్పాటు**



నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :

ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంట ను కాపాడేందుకు ప్రభుత్వం సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ+ శాఖలతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ పాలేరు పాత కాలువ పరిధిలోని 15 పంట కాలువలకు ఈ నెల 14 నుంచి 18 వరకు సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చెన్నారం, సుర్దేపల్లి, మండ్రాజుపల్లి, కోరట్లగూడెం, రామచంద్రాపురం, బోదులబండ, పైనంపల్లి గ్రామాలకు చెందిన వరి పంట ఒక్క మడి కూడ ఎండకుండా నీరందించేందుకు తగిన చర్యలుతీసుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయకుండా సక్రమంగా పంట పోలాలకు వెళ్లే విధంగా పర్యవేక్షణ కోసం కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖ కు చెందిన అధికారులతో మానిటరింగ్ కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలువ పై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఒక్క చుక్క బొట్టు కూడ వృధా కాకుండా నీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా జరగాలి

### రెవెన్యూ రికార్డుల్లో తప్పులకు తావులేకుండా నమోదు చేయాలి

తిరుమలాయపాలెం ప్రభాత వార్త

"రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, రైతులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని కాకరవాయి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన డేటా ఎంట్రీ వివరాలను



పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ లూథర్ విల్సన్‌తో మాట్లాడి రీ సర్వే పురోగతి, భూ రికార్డుల నమోదు, డేటా ఎంట్రీ ప్రక్రియ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూములకు సంబంధించిన వివరాలను నమోదు చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల్లో స్పష్టత ఉండేలా, భూముల వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతుల భూములకు సంబంధించిన వివరాల్లో తప్పులు దొర్లకుండా, రికార్డుల విషయంలో ఎలాంటి సందేహాలకు అవకాశం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రీ సర్వే డేటా ఎంట్రీలో పారదర్శకత పాటించడం ద్వారా రైతులకు భూముల వివరాలపై స్పష్టత కలుగుతుందని, భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించాలని, రికార్డుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, జూనియర్ అసిస్టెంట్ సాధిక్, జీపీఓ శ్రీనివాస్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాముకాటుతో వివాహిత మృతి తెలగారంలో విషాదం

తల్లాడ అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని తెలగారం గ్రామానికి చెందిన ఓ వివాహిత యువతి పత్తి తీసేందుకు వెళ్లగా పాముకాటు గురై మృతి చెందడంతో తెలగారంలో విషాదం నెలకొంది తెల్లారి వాణి 30 రోజువారి లాగే మంగళవారం తెల్లవారుజామున పత్తి తీసేందుకు వెళ్ళగా పాము కాటేసింది విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను కల్లూరు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది ఆమెకు ి ముగ్గురు కుమార్తెలు ఉండగా ఆమె మరణంతో పిల్లలు తల్లిని కోల్పోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది ఆమె మృతదేహం కల్లూరు ఆసుపత్రిలో ఉండగా పోలీసులు కల్లూరు చేరుకున్నారు

## అండర్ 14 రెజ్లింగ్ పోటీలో ఫ్యూచర్ జెన్ విద్యార్థికి రజిత

తల్లాడ అక్టోబర్ 13 ప్రభాతవార్త

68 కేజీల విభాగంలో తల్లాడలోని ఫ్యూచర్ జెన్ పాఠశాల విద్యార్థి రజిత పథకం సాధించాడు ఈనెల 11 నుండి 13 వరకు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కనుకుర్తి పీఎం శ్రీ వేదికగా 70 వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలుర విభాగంలో జిల్లా నుండి రెజ్లింగ్ పోటీలో పాల్గొని రజిత పథకం సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన సుమిత్ జూట్ ను ఫ్యూచర్ జెన్ కరస్పాండెంట్ వి సబిత పి ఈ టి దిలీప్ కుమార్ అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ సబిత మాట్లాడుతూ పాఠశాల స్థాపించి ఆరు నెలలు కాకముందే పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో



విద్యార్థులను ప్రోత్సహించడం కోసం భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటుందని గుర్తు చేశారు

## బతుకమ్మ సంబరాలలో అన్నపూర్ణ దేవికి పూజలు..

మధిర, అక్టోబర్13 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు మధిర పట్టణంలో నలు దిశల మహిళల ఆటపాటలతో సంబరాలు కొనసాగుతున్నాయి మంగళవారం లడక బజారులో దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంబరాలు 4వ రోజుకు చేరుకోగా, మంగళవారం సాయంత్రం శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్దోజు కనకాచారి-నాగమణి, మాదాసు వీరేష్-వెంకట స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి



తీసుకొచ్చిన మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. మహిళల కోలాహలం, పూల అందాలతో లడక బజారు పండుగ శోభను సంతరించుకుంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దేశభక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయవద్దు

కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :

లైసెన్స్ లేకుండా వ్యాపారులు వ్యవసాయ ఉత్పత్తులు పత్తి, ధాన్యం, మొక్కజొన్న,మిర్చి ని కొనుగోళ్లు చేయవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఎం ఏ అలీమ్ ఆదేశించారు. ముచ్చర్ల వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను మంగళవారం సందర్శిం చారు. కొత్తగూడెం జిల్లా లోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని నోటిఫై డ్ ఏరియాలో వ్యవసాయ మార్కెట్ కమిటి లైసెన్స్ లేకుండా పత్తి, ధాన్యం లేదా ఇతర వ్యవసాయ ఉత్పత్తు లను కొనుగోలు చేయడం పూర్తిగా నిషేధించబడిన దని తెలిపారు.

# నో..డైరెక్ట్ రిజిస్ట్రేషన్.... దళారులతోనే రిజిస్ట్రేషన్లు..

**రిజిస్ట్రార్‌నే శాసించే స్థాయికి స్టాంప్ వెండర్లు!**

**పత్రాలు సక్రమంగా లేకున్నా పనులు చక్కబెడుతున్నారనే ఆరోపణలు**

**దళారుల ద్వారానే రిజిస్ట్రేషన్ పనులు చకచకా..**

**ఒక్కో రిజిస్ట్రేషన్‌కు లక్షల్లో వసూళ్లంటూ ప్రచారం**

**డాక్యుమెంట్లను బట్టి ముడుపుల వసూళ్లపై విమర్శలు**

**దళారులకు, స్టాంప్ వెండర్లకు అడ్డాగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయం..**

**అక్రమాల ఆరోపణలపై ఉన్నతాధికారుల మోనం ఎందుకు?**




**ఇల్లందు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఇల్లందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్లు ఇంటి రిజిస్ట్రేషన్లు కావాలంటే సంబంధిత యజమాని ప్రత్యక్షంగా అనేక సాకులతో నో చెప్పున్నారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే క్రమంలో ఎవరైనా ఒక దళారిని ఆశ్రయిస్తే ఒక్క రోజుల్లోనే కొన్ని క్షణాల్లోనే రిజిస్ట్రేషన్లు కావడం వారిని నీ విస్మయానికి గురి చేస్తుంది. ఈ కార్యాలయం చుట్టూ అక్రమ రిజిస్ట్రేషన్లు, దళారుల పెత్తనం, లక్షల్లో వసూళ్లంటూ వినిపిస్తున్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రజలు తమ స్థలాలు, ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే నిబంధనల పేరుతో సవాలక్ష ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తుండగా, కొంతమంది స్టాంప్ వెండర్లను ఆశ్రయిస్తే మాత్రం పనులు చకచకా పూర్తవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరైన పత్రాలు లేని వ్యవహారాల్లోనూ అవసరమైన పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.

### దళారుల కనుసన్నల్లో కార్యాలయం?

ఇల్లందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొంతమంది స్టాంప్ వెండర్లు దళారులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే వారిని నేరుగా నిబంధనల ప్రకారం నడిపించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. అయితే కొంతమంది మధ్యవర్తుల ద్వారా వెళితేనే పనులు సులభంగా పూర్తవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కార్యాలయంలో అసలు అధికారుల మాట నడుస్తుందా? లేక మధ్యవర్తుల వ్యవహారాలే చెల్లుబాటు అవుతున్నాయా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

### సరైన పత్రాలు లేకున్నా.. రిజిస్ట్రేషన్ ఎలా?

స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమైన పత్రాలు, యాజమాన్య హక్కుల నిర్ధారణ, ఇతర నిబంధనలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. పత్రాల్లో లోపాలుంటే వాటిని సరిచేసిన తర్వాతే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలి. కానీ ఇల్లందు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని కొన్ని స్థలాలు, ఇళ్లకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరమైన పత్రాలు సక్రమంగా లేకపోయినా, వాటిని సమకూర్చడం లేదా సృష్టించడం ద్వారా పనులు పూర్తి చేస్తున్నారనే ప్రచారం స్థానికంగా చర్చకు దారితీస్తోంది. ఈ ఆరోపణల్లో వాస్తవాలెం? రిజిస్ట్రేషన్ల సమయంలో ఏయే పత్రాలను పరిశీలించారు? నిబంధనలు పాటించారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

### సింగరేణి స్థలలకు రిజిస్ట్రేషన్ ఏలా సాధ్యం...!

ఇల్లందు ప్రాంతంలో సింగరేణికి సంబంధించిన స్థల విషయంలోనూ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ మొత్తాల్లో ముడుపులు చెల్లిస్తే పనులు సులభంగా పూర్తవుతున్నాయనే ప్రచారం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యతను తీసుకొస్తోంది. సింగరేణి స్థలాలకు సంబంధించి యాజమాన్య హక్కులు, అనుమతులు, సంబంధిత పత్రాల పరిశీలన వంటి అంశాలు అత్యంత కీలకం. అలాంటి స్థలాల రిజిస్ట్రేషన్లలో నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.

### అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ చేయాలి..

ఇల్లందు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వినిపిస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలు నిజమో కాదో తేల్చేందుకు సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వివాదాస్పద స్థలాలు, సింగరేణికి సంబంధించిన భూములు, సరైన పత్రాలు లేని లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయం, అక్రమ వసూళ్లు, పత్రాల కల్పన వంటి ఆరోపణలకు ఆధారాలు లభిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిరాధార ఆరోపణలతో ఎవరి ప్రతిష్ఠకూ భంగం కలగకుండా విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

### ఆరోపణల పై విచారణ చేయాలి

రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని . అవసరమైన పత్రాలు, ప్రభుత్వ రుసుములు, రిజిస్ట్రేషన్ విధివిధానాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలి. ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి, వాటిపై సత్వరమే స్పందించాలి. ఇల్లందు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**ఖమ్మం అర్బన్ అక్టోబర్13(ప్రభాత వార్త )**

వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద చేపడుతున్న గృహ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఈరోజు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పర్యటనలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునాది స్థాయిలో ఉన్న ఇళ్లు, గోడల నిర్మాణం జరుగుతున్న ఇళ్లు, ఇతర దశల్లో ఉన్న నిర్మాణాల వివరాలను సమీక్షి ంచారు. ఇంకా పనులు ప్రారంభించని ఇళ్లకు సంబంధించిన కారణాలను గుర్తించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి కారణాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ పనుల సమయంలో లబ్ధిదారులు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పనులు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. అలాగే, ప్రతి ఇంటి నిర్మాణ పురోగతిని క్రమం తప్పకుండా నమోదు చేయాలని, పనులు ప్రారంభం కాని ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు.

## రీ సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.**

**భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి.**

**రీసర్వేలో తప్పులకు తావులేకుండా పారదర్శకంగా భూ వివరాల నమోదు.**

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 13: (ప్రభాతవార్త)**



జిల్లాలో భూముల రీసర్వే పనులను పకడ్బందీగా, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెనుబల్లి మండలం తుమ్మలపల్లి రెవెన్యూ గ్రామం, కల్లూరు మండలం రఘునాధగూడెం రెవెన్యూ గ్రామం, తల్లాడ మండలం లక్ష్మీపురం రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో సర్వే పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. భూములకు సంబంధించిన వివరాలపై అభ్యంతరాలు లేదా సందేహాలు వ్యక్తమైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు రీసర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రోజువారీ పురోగతిని సమీక్షించాలని, పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట తల్లాడ, పెనుబల్లి, కల్లూరు తహశీల్దార్లు కె. కరుణాకర్ రెడ్డి, జి. వీరభద్ర నాయక్, కె. బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా ధమాకా!

**ఒక్కొక్కరికి రూ.1,53,912 లాభాల వాటా**

**38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులకు లబ్ధి..**

**29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్**

**పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలపై 15 రోజుల్లో నిర్ణయం..**

**కార్మికులకు సొంతింటి కల సాకారం**

**ప్రజాభవన్‌లో ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం వాటాగా రూ.596 కోట్లను కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. 38,737 మంది శాశ్వత ఉద్యోగులకు ఒక్కొక్కరికి సగటున రూ.1,53,912, 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 చొప్పున బోనస్ అందించనున్నట్లు తెలిపారు. మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కార్మికుల సంక్షేమంపై కీలక ప్రకటనలు చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 250-300 డిపెండెంట్ ఉద్యోగాల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్మికుల మారుపేర్ల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలిస్తామని, సొంతింటి కల సాకారం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. సింగరేణి ఆసుపత్రులను ఆధునికీకరించడం, మెరుగైన వైద్య సేవలు, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగాల ఉత్తర్వులు, సంబంధిత చట్టపరమైన ప్రక్రియలను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంస్థ పరిధిలో మైనింగ్ చేపట్టని భూములను గుర్తించి, నివాసాలకు అనువైన ప్రాంతాల్లో లేఅవుట్లు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ ఏర్పాటు దిశగా ప్రణాళిక రూపొందించాలని సూచించామన్నారు. సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు బదిలీ అయిన భూముల్లో మిగిలిన సుమారు 1,250 ఎకరాలకు సంబంధించి జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే సింగరేణి లాభాలు తగ్గడానికి కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనలో గత ప్రభుత్వం విఫలమవడం కూడా కారణమని భట్టి విక్రమార్క ఆరోపించారు. కేంద్రం నిర్వహించిన బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొనకపోవడంతో వ్యాపార విస్తరణకు ఆటంకం ఏర్పడిందని విమర్శించారు. తాడిచెర్ల2, కోయగూడెం బ్లాక్3, మణుగూరు పీకే ఓసీ2 డిప్‌సైడ్, నైని బ్లాక్‌లను ప్రస్తావిస్తూ కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్: శ్రీధర్‌బాబు

సింగరేణి సమస్యలపై బీఆర్ఎస్ చేపట్టనున్న పోరుబాటను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పరిష్కరించని సమస్యలను ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమం, మారుపేర్ల సమస్య, డిస్మిస్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. సింగరేణి అభివృద్ధితోపాటు కార్మికుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టర్, సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కార్మికులకు లాభాల వాటా ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులను ఎమ్మెల్యేలు శాలువాలతో సత్కరించారు.

# ఏడా జాడా లేదు..బతుకమ్మకు తంగేడు పువ్వు కరువు!

**ఒకప్పుడు పొలి మేరల్లో విరివిరిగా లభ్యం..**

**ఇప్పుడు వెతికిన దొరకని పరిస్థితి.**

**రాష్ట్ర పుష్పానికి తగ్గిన ఆదరణ..**

**పూల కొరతతో పెరిగిన ధరలు.**

ఏన్కూరు, అక్టోబర్ 13, ప్రభాత వార్త

:ప్రకృతి పూల పండుగ బతుకమ్మ.అడవిలో సహజంగా లభించే తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చడం ఆనవాయితీ. బతుకమ్మ పండుగ రోజుల్లో ప్రతిరోజు పేర్చే బతుకమ్మలో తంగేడు పువ్వు ప్రధానమైనది.రాష్ట్ర పుష్పముగానూ గుర్తింపు పొందిన తంగేడుకు కరువు వచ్చింది.దీంతో





తెలంగాణ పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మకు కొత్త క ష్టం వచ్చింది.తెలంగాణ సంస్కృతి..సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఓ సజీవ ప్రతీక.ఆడపడుచుల ఆట పాటలు..రంగు రంగుల పూలు వరుసుగా పేర్చడం ప్రకృతిలో మమేకమయ్యే వేడుకలు..ఇవన్నీ కలిస్తేనే బతుకమ్మ పం డుగకు సంపూర్ణత.ఒక్కో ప్రాంతంలో ఒక్కో సంప్రదాయం కనిపించినా..బతుకమ్మ పేర్చడంలో తంగేడు పూలకు ప్ర త్యేక స్థానం ఉంటుంది.పసుపు రంగులో మెరిసే..ఈ పూలు బతుకమ్మకు అందాన్ని ఇవ్వడమే కాదు..తెలంగాణ ప ల్లె సంస్కృతికీ ప్రతీకగా నిలుస్తాయి.రాష్ట్ర పుష్పంగా గుర్తింపు పొందిన తంగేడు..బతుకమ్మతో విడదీయలేని అను బంధాన్ని కలిగి ఉంటుంది.మహిళలు బతుకమ్మను పేర్చేటప్పుడు తంగేడు పూలను ప్రధానంగా వినియోగిస్తారు. వాటితో పాటు గునుగు..గడ్డి..గానుగ..ఇతర కాలానుగు పూలను సేకరించి అందంగా పేర్చుతారు.ప్రకృతిలో సహ జంగా లభించే పూలతో బతుకమ్మను తయారు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. ఒకప్పుడు ఉచితం..ఇప్పుడు వె తికినా దొరకడం కష్టం..ఒకప్పుడు పల్లె పొలి మేరల్లోకి వెళ్తే చాలు..గుట్టలు..బీడు భూములు..రోడ్డు పక్కన ఎక్క డ చూసినా..పసుపు వరణంతో కనువిందు చేసే తంగేడు పూలు కనిపించేవి ! బతుకమ్మ పండుగ వచ్చిందంటే మ హిళలకు..యువతులకు ప్రకృతించే ఇచ్చే ఉచిత కానుకగా అవి మారేవి.మహిళలు..యువతులు..సోదరులు గుంపులుగా పొలిమేర్లలోకీ వెళ్లేవారు.గుట్టలు..చెరువుల పరిసరాలు..బీడు భూముల్లో పూసే తంగేడు పూలను సేకరించేవారు.పోటీపడి మరి పెద్ద బతుకమ్మలు షేర్చేవారు.బతుకమ్మ పూల పండుగ..తంగేడు ప్రత్యేకత : బతుకమ్మతో తంగేడు పూలకు విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉంది.మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పేర్చే బతుకమ్మలో మొదట తంగేడునే చేరుస్తారు.వాటితో పాటు గునుగు..గడ్డి..గానుగ..ఇతర కాలానుగుణ పూలను సేకరించి అం దంగా పేర్చుతారు.ప్రకృతిలో సహజంగా లభించే పూలతో బతుకమ్మను తయారు చేయడం..ఈ పండుగ ప్రత్యేకత. మహిళలు తొమ్మిది రోజులు..తొమ్మిది రకాల పూలు..వినియోగించడం ఆనవాయితీ. ఈ పూలలో ఔషధ గుణాలు ఉంటాయని నమ్మకం. ఎల్ నినో ప్రభావంతో బతుకమ్మకు కొత్త కష్టం : ఈ ఏడాది తంగేడు పూలకు తీవ్ర కరువు వచ్చింది.దీంతో బతకమ్మకు అవసరమయ్యే తంగేడు కోసం వెతకాల్సి న పరిస్థితి ఏర్పడుతోంది.కొన్ని ప్రాంతాలలో మొక్కలు కనిపించినా.. ఆశించిన స్థాయిలో పూలు లభించడం లేదు.ఈ ఏడాది వాతావరణము పరిస్థితులు బత కమ్మ పూల లభ్యతపై ప్రభావము చూపుతున్నాయనే ఆందోళన వ్యక్తం అవుతుంది.ఎల్ నినో ప్రభావం తంగేడుపూ ల పై పడింది.ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం..ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకోవడంతో సహజంగా పె రిగే తంగేడు కనిపించడం లేదు.తంగేడు పూల కొరతతో మార్కెట్లో ధరల సెగ : సహజంగా లభించే తంగేడు పూలు లభించకపోవడంతో మహిళలు ప్రత్యామ్నాయ మార్గాలను



అన్వేషిస్తున్నారు.తంగేడు పూలకు బదులు..బంతి.. చామంతి..గానుగ.. గడ్డి పూలను వినియోగిస్తున్నారు. బతుకమ్మకు అవసరమైన పూల కోసం మార్కెట్లో పూలకు డిమాండ్ పెరిగింది. ఏది ఏమైనా..ఒకప్పుడు ఉచితంగా లభించిన పూల కోసం.. ఇప్పుడు డబ్బులు వెచ్చించాల్సి రావడం..పండుగ ఖర్చులను పెంచుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర పుష్పం తంగేడును కాపాడుకోవాలి: తంగేడు కేవలం బతుకమ్మలో పేర్చే పువ్వు మాత్రం కాదు.. తెలంగాణ ప్రకృతి వైవిధ్యానికి గుర్తింపు. తంగేడు పువ్వు..రాష్ట్ర పుష్పంగా గుర్తించబడింది.తంగేడు వనాలు తగ్గడం..రియల్ ఎస్టేట్ పెరగడం..పర్యావరణ సమతుల్యం దెబ్బ తినడంతో తంగేడు పూలు తగ్గిపోతున్నాయి. సహజంగా పెరిగే ఈ మొక్కలను సంరక్షించడం ద్వారా.. భవిష్యత్తు తరాలకు వాటి ఉనికిని అందించాల్సి న బాధ్యత అందరిపై ఉంది.

## అఖిల భారత కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయాలి పోతినేని సుదర్శన్‌రావు



మధిర అక్టోబర్ 13 ప్రభాతవార్త

రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ మహాసభలను తెలంగాణలో విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు.మధిర బోడెపుడి భవన్‌లో మంగళవారం జరిగిన సీపీఎం మధిర డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐదు రోజులపాటు జరిగే మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రైతుల అప్పుల భారం తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పంటలను రక్షించడం, రైతులపై వేధింపులను నివారించడం వంటి అంశాలపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, మహాసభలను జయప్రదం చేయడానికి రైతులు, రైతు కుటుంబాల సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్యాణం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు శీలం నరసింహారావు, దొండపాటి నాగేశ్వరరావు, బట్టు పురుషోత్తం, దివిలవేరయ్య, మందా సైదులు, పడకండి మురళి, మద్దాల ప్రభాకర్, మల్లారం మాజీ సర్పంచ్ మందడి ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వ్యాపారులు వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయవద్దు

కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :

లైసెన్స్ లేకుండా వ్యాపారులు వ్యవసాయ ఉత్పత్తులు పత్తి, ధాన్యం, మొక్కజొన్న,మిర్చి ని కొనుగోళ్లు చేయవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఎం ఏ అలీమ్ ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను మంగళవారం సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని నోటిఫై డ్ ఏరియాలో వ్యవసాయ మార్కెట్ కమిటి లైసెన్స్ లేకుండా పత్తి, ధాన్యం లేదా ఇతర వ్యవసాయ ఉత్పత్తు లను కొనుగోలు చేయడం పూర్తిగా నిషేధించబడిన దని తెలిపారు.వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు నిర్వ హించదలచిన వ్యాపారులం దరూ వ్యవసాయ మార్కెట్ కమిటి లైసెన్స్ పొందిన త రువాతనే కొనుగోలు కార్యక లాపాలను ప్రారంభించాలని సూచించారు.లైసెన్స్ లేకుం డా కొనుగోళ్లు నిర్వహించే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం, 1966 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని హెచ్చరించారు.జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు నిర్వహించదల చిన వ్యాపారులందరూ నూతన లైసెన్సు కొరకు సంబందిత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ని సంప్రదించాలని ఆయన కోరారు.జారీ చేసిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు.



# దుమ్ముగూడెం పి హెచ్ సి లో రెండవ వైద్యున్ని నియమించండి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 13)

దుమ్ముగూడెం పి హెచ్ సి లో రెండవ వైద్యుని నియమించాలని ఆసుపత్రిలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ములకపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ పర్షిక తులసమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటీడీఏ పీవో రాహుల్ కు మంగళవారం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందించేందుకు దుమ్ముగూడెం పి హెచ్ సి కి వచ్చిన వారిని పలువురు సర్పంచులు ఆదివాసి సంఘ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు పిహెచ్సిలో ఎన్నో ఏళ్లుగా తాగునీటి కొరత వేధిస్తుందని ఒక్క డాక్టర్ తో సేవలు అందించడం సాధ్యం కావడం లేదని పారిశుద్ధ్య సమస్యలు



ఆసుపత్రి అభివృద్ధి పై దృష్టి సారించాలని అందుకు నిధులు కేటాయించాలని ఆమెతోపాటు పలువురు సర్పంచులు వినతి పత్రాన్ని సమర్పించారు దుమ్ముగూడెం మండలంలో అధిక సంఖ్యలో దుమ్ముగూడెం పిహెచ్సి కి రోగులు వస్తుంటారని అత్యవసర సమయంలో ఈ ఆసుపత్రి ప్రజలకు దిక్కని అటువంటి ఆసుపత్రిలో ఒక్కరే వైద్యులు ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని 24 గంటలు పనిచేసే ఈ ఆసుపత్రికి రెండవ వైద్యుని నియామకం చేపట్టాలని ఎమ్మెల్యే పిఓ దృష్టికి వారు తీసుకువెళ్లారు ఈ విషయంలో ఎమ్మెల్యే పిఓ స్పందిస్తూ త్వరలోనే వీటిపై ప్రత్యేక నిధులు మంజూరు చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్షిక తులసమ్మ ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు సర్పంచుల సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు తుర్రం నవీన్ పోడియం సుబ్బారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## బాల్పపేటలో కన్నుల పండుగ అయ్యప్ప పడిపూజ

**తరలివచ్చిన భక్తులు -ఎమ్మెల్యే మట్టాను సన్మానించిన నిర్వాహకులు**

తల్లాడ అక్టోబర్ 13 ప్రభాతవా ర్త

బాలప్పేట గ్రామంలో పాలెపు నాగయ్య 18వ పడి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు . గురు స్వామి చిట్టెం నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు పాలెపు నాగయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగ మై దయానందును సన్మానించారు .అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు ఆర్చకులు ఆమెను ఆశీర్వదించారు ఎమ్మెల్యే కూడా నాగయ్య దంపతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి గోవింద శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ ఎర్రి నరసింహారావు తాళ్ల జోసెఫ్ పడాల రత్తయ్య సుధా వెంకటేశ్వర్లు పులి సిద్ధారావు పాల్గొన్నారు





# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్.**
**బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియో లతో విస్తృత ప్రచారం కల్పించాలి.**
**సూపర్ ఎల్.నినో ప్రభావాల పై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**పర్యాటక అభివృద్ధి పనులను స్థానిక ఇంజనీరింగ్ శాఖలతో త్వరితగతిన పూర్తి చేయాలి.**
**రెండు వారాల్లోగా పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి**
**హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి.**
**ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించాలి.**



ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 13: (ప్రభాతవార్త)

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

**బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో పై అవగాహన కల్పించాలి:**

ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా చూడాలన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.

**పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :**

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇందులో నాగర్ కర్నూల్ జిల్లాకు 20, ఖమ్మం జిల్లాకు 12 ప్రాజెక్టులను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఖమ్మం జిల్లాకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షి ంచాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**రెండు వారాల్లోగా డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి:**

పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

**హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో చర్యలు :**

కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షి కంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎ. వాణీ ప్రసాద్ తెలిపారు.ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలి:ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగు దొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు.ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలి :రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు జిల్లాలకు పంపిన పర్యాటక ప్రాంతాల జాబితాను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించే చర్యలు జిల్లా స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షి త వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### మున్నూరు కాపు సంఘం సమావేశం

# విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు

ఖమ్మం అర్బన్, అక్టోబర్13(ప్రభాత వార్త )

సోమవారం ఖమ్మంలో జరిగిన మున్నూరుకాపు సంఘం సమావేశానికి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్, ట్రెజరర్ మడూరి పూర్ణ, తదితరులు అన్నారు. మంగళవారం మున్నూరుకాపు సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి అంచనాలకు మించి పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా ఆత్మీయ సమ్మేళనంలో నూతన కమిటీలను సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీనేత వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి



ప్రకటించినట్టు వారు తెలిపారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గారు సోమవారం నాటి సమావేశంలో మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునివ్వడం యావత్ మున్నూరు కాపులు హర్షించదగిన విషయమన్నారు.దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలోని మధిర, పాలేరు, వైరా, సత్తుపల్లి, ఖమ్మం నియోజవర్గాల్లోని అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో, ఖమ్మంలోని 60 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో ఏకగ్రీవంగా మున్నూరు కాపు సంఘం అనుబంధ సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు ప్రకటించారు. ఇందుకుగాను అత్యధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు స్వయంగా పాల్గొన్నారని తెలిపారు. యువజన సంఘం, టౌన్ కమిటీ, మహిళా కమిటీ, తదితర అనుబంధ కమిటీలను ఎన్నుకున్నామని తెలిపారు. ఒకరిద్దరు తమ సంఘంపై లేనిపోని అపోహలు, అర్థంలేని విమర్శలు చేస్తున్నారనీ, అవన్నీ పసలేని ఆరోపణలేనని వారు తెలిపారు. మున్నూరు కాపు సంఘానికి అందరూ సమానమేననీ, ఒకరిద్దరు తమనుండి చెదిరిపోయి సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని వారంతా తమ కుటుంబసభ్యులేనని వారు గుర్తుచేశారు. మున్నూరుకాపు సంఘంలో ఏలాంటి పొరపచ్చాలున్నా కూర్చుని మాట్లాడుకుంటామనీ, అందరం ఒకే తాటిపై నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి, మున్నూరుకాపు సంఘం బాధ్యులు మెంతుల శ్రీశైలం, జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, నాగేందర్, మేకల నాగేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మాటేటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పారా ఉదయ్, జిల్లా ట్రెజరర్ మడూరి పూర్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు కావేరి సాయి, పట్టణ ట్రెజరర్ జీవీవీఎల్ నర్సింహారావు, పట్టణ ఉపాధ్యక్షులు కొలనుపాక శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి రమేష్, యూత్ లీడర్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

---

## సింగరేణి లాభాల వాటాలో కార్మికులకు అన్యాయం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



సింగరేణి వాస్తవ లాభాలను దాచిపెట్టి కేవలం రూ.1,754 కోట్ల లాభాలనే ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. గత రెండేళ్లలో సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టిన రూ.6,300 కోట్లను కూడా లాభాల వాటా లెక్కల్లో పరిగణించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 34 శాతం లాభాల వాటా ప్రకటించడం కార్మికులకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఈసారి ఒక్కో కార్మికుడికి సగటున రూ.1,53,912 మాత్రమే వస్తుండగా, గత ఏడాది సగటున రూ.1.95 లక్షలు వచ్చాయని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 మాత్రమే ప్రకటించడం నిరాశకు గురిచేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో లాభాల వాటాను 16 శాతం నుంచి 32 శాతానికి పెంచిన ఘనత ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని టీబీజీకేఎస్ ఖండిస్తోందని, కాంట్రాక్టు కార్మికులకు కనీసం మరో రూ.1,000 పెంచి ఇవ్వాలని కాపు కృష్ణ డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైందని విమర్శించారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతులకు తీవ్ర నష్టం

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ప్రభుత్వ వైఫల్యంతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరం**

**కరువు పరిస్థితులపై ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని**

**పువ్వాడ డిమాండ్**

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 13(ప్రభాత వార్త )



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో నెలకొంటున్న కరువు పరిస్థితులు, సాగునీరు, విద్యుత్ కొరతతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో నిరక్ష ్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ నిరక్ష ్యం కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు అవసరమైన నీరు, విద్యుత్ అందించలేని పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.రైతుల సమస్యలపై తక్షణమే స్పందించి, సాగునీరు, విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిరక్ష ్యం చేస్తూ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

## రాత్రి ప్రయాణాలకు భరోసా

**సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం**

**తొలి విడతలో శ్రీనగర్ కాలనీ ముర్రేడు బ్రిడ్జిపై పనులు పూర్తి**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

లక్ష్మీ ్మదేవిపల్లి మండలంలో రహదారులపై వెలుగులు నింపే దిశగా సెంట్రల్ లైటింగ్ పనులు వేగం పుంజుకున్నాయి. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనల మేరకు ఆయా ప్రాంతాల్లో దశలవారీగా పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో శ్రీనగర్ కాలనీ ముర్రేడు బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం సంజయ్‌నగర్ ప్రాంతంలో పనులు కొనసాగుతుండగా, లక్ష్మీ ్మదేవిపల్లి, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లోనూ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి వస్తే రాత్రివేళల్లో రాకపోకలు సాగించే వాహనదారులకు, స్థానిక ప్రజలకు మెరుగైన వెలుతురుతో పాటు ప్రయాణ భద్రత పెరగనుంది. మండలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శులతో పాటు ఎంపీఓ, ఎంపీడీఓలు సమన్వయంతో పనుల పురోగతిని పర్యవేక్షి స్తున్నారు. ఈ క్రమంలో లక్ష్మీ ్మదేవిపల్లి ఎంపీడీఓ సుస్మిత సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించి, వాటి పురోగతిని సమీక్షి ంచారు. మిగిలిన ప్రాంతాల్లోనూ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వెలుతురు సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష ్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.



## జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో భద్రాద్రి క్రీడాకారుల పతకాల పంట

**క్రీడాకారులను**

**అభినందించిన కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:



జాతీయ, రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అంకిత్ అభినందించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో రాణించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ నగర్‌లో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 39వ సబ్‌జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో రుద్రంపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి. వర్షిత తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకాన్ని సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకం సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా, నిజామాబాద్ జిల్లా తొర్లికొండలో అక్టోబర్ 11, 12 తేదీల్లో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర అండర్13 మినీ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సత్తా చాటి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. పది మంది సభ్యులతో కూడిన రాష్ట్ర జట్టులో ఆరుగురు క్రీడాకారులు ఈ జిల్లాకు చెందినవారే కావడం విశేషం. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, క్రీడాకారులు సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించి క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు సాధించేలా ప్రోత్సాహం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, కోచ్ పొన్నాల పృథ్వీరాజ్, పీడీ కవిత తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజీతో సీతంపేట ప్రజలకు తిప్పలు !

**రెండు నెలలుగా పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్..**

**పట్టించుకోని విద్యుత్ శాఖ!**

**15 కేవీ స్థానంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్**

**ఏర్పాటు చేయాలి..**

**బతుకమ్మ ఘాట్‌కు వీధిదీపాలు ఏర్పాటు**

**చేయాలి..**

**సర్పంచ్ గుగులోత్ జానకిరామ్ డిమాండ్**

సుజాతనగర్ అక్టోబర్ 13 ప్రభాత వార్త:





గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన విద్యుత్ శాఖ నిరక్ష ్యంతో సీతంపేట (తీ) గ్రామపంచాయతీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ గుగులోత్ జానకిరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యకు ప్రధాన కారణమైన పోల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని రెండు నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. సమస్య పరిష్కారానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.

**రెండు నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ సమస్య**

సీతంపేట గ్రామంలో పోల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయి సుమారు రెండు నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల సర్పంచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో తరచూ తలెత్తుతున్న లో వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం ఉన్న 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.

**విజ్ఞప్తులు చేసినా ఫలితం శూన్యం!**

విద్యుత్ సమస్యను పరిష్కరించి గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని జానకిరామ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు, దెబ్బతిన్న విద్యుత్ పరికరాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను మరింత కాలం నిరక్ష ్యం చేయకుండా అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**డంపింగ్ యార్డు, నర్సరీలకు**
**విద్యుత్ సదుపాయం కల్పించాలి**

గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లకు అవసరమైన విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, తడిపొడి చెత్త వేరు చేసే ప్రక్రియ సజావుగా సాగేందుకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం ఎంతో అవసరమని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**బతుకమ్మ ఘాట్ వద్ద వీధిదీపాలు**
**ఏర్పాటు చేయాలి**

బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని బతుకమ్మ ఘాట్ వద్ద తగిన వెలుతురు ఉండేలా వీధిదీపాలు ఏర్పాటు చేయాలని జానకిరామ్ కోరారు. పండుగ సందర్భంగా మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఘాట్ వద్దకు చేరుకునే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రాత్రివేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పండుగ వేడుకలు సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కారంలో**
**జాప్యం ఎందుకు?**

సీతంపేటలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడంతోపాటు, డంపింగ్ యార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లకు విద్యుత్ సదుపాయం కల్పించడం, బతుకమ్మ ఘాట్ వద్ద వీధిదీపాలు ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సర్పంచ్ గుగులోత్ జానకిరామ్ కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా గుగులోత్ కుశ నాయక్ నియామకం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 13, ప్రభాత వార్త:



నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎన్‌హెచ్‌పీఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన గుగులోత్ కుశ నాయక్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమితి జాతీయ, రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సమితి వ్యవస్థాపకులు డాక్టర్ ధారావత్ గణేష్ నాయక్‌ను జాతీయ అధ్యక్షుడిగా, రాజ్‌కుమార్ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకుని, అనంతరం జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ధారావత్ గణేష్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ నాయక్‌లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గుగులోత్ కుశ నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నియామక అనంతరం గుగులోత్ కుశ నాయక్ మాట్లాడుతూ లంబాడ జాతి హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ధారావత్ గణేష్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ నాయక్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే సమావేశంలో సుశీలబాయిని జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలిగా, పునీబాయిని తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, లంబాడి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హోటల్ వివాదం నుంచి హోటళ్ల బంద్ వరకు

**పాల్వంచలో చర్చనీయాంశమైన**

**స్పైసీ రెస్టారెంట్.**

**స్పైసీ రెస్టారెంట్‌పై వరుస ఫిర్యాదులు...**

**అధికారుల చర్యలపై ఉత్కంఠ**

**వ్యక్తిగత ఘర్షణా..?**

**నిబంధనల ఉల్లంఘనా..?**

**స్పైసీ రెస్టారెంట్‌పై ఆరోపణల పరంపర**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 13,ప్రభాత వార్త:

పాల్వంచ పట్టణంలోని ప్రముఖ ఖిస్పైసీ రెస్టారెంట్‌ఖి చుట్టూ మొదలైన వివాదం రోజురోజుకూ ముదురుతూ రాజకీయ రంగు పులుముకుంటోంది. మొదట యజమానికి, కార్మికుడికి మధ్య ఘర్షణగా ప్రారంభమైన ఈ వ్యవహారం.. అనంతరం హోటళ్ల బంద్, వరుస ఫిర్యాదులతో పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**వివాదానికి మూలం:**

అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు జరిపారన్న ఆరోపణలు ఒకవైపు వినిపిస్తుండగా,అదే రోజు అర్ధరాత్రి వేళ రెస్టారెంట్లో పనిచేసే ఓ కార్మికుడిపై యజమాని దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.కష్టమర్లు వస్తున్న సమయంలో



భోజనం చేస్తున్నాడనే ఆగ్రహంతో యజమాని తనపై దాడి చేశాడని బాధితుడు పాల్వంచ పట్టణ పోలీసులను ఆశ్రయించాడు.కార్మికుడి ఫిర్యాదు మేరకు పోలీసులు యజమానిపై కేసు నమోదు చేశారు.

**హోటళ్ల బంద్ – చిన్న వ్యాపారుల ఆవేదన:**

కేసు నమోదు తర్వాత వివాదం మరో మలుపు తిరిగింది. వివాదాన్ని చట్టపరంగా ఎదుర్కోవాల్సింది పోయి, యజమాని తన రాజకీయ అనుచరులతో కలిసి హోటళ్ల బంద్ కు పిలుపునిచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో సోమవారం పాల్వంచలో పలు హోటళ్లు మూతపడ్డాయి.అయితే ఈ బంద్ వల్ల పెద్ద హోటళ్ల కంటే రోడ్డు పక్కన టిఫిన్ సెంటర్లు,చిరు వ్యాపారాలు చేసుకునే చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు.ఎవరిదో వివాదం వల్ల తమ జీవనోపాధి దెబ్బతిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**విచారణ కోరుతూ బీఆర్ఎస్,రాజ్యాధికార పార్టీ వినతులు:**

ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం బీఆర్ఎస్,తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు స్పైసీ రెస్టారెంట్ నిబంధనల ఉల్లంఘనలపై పలు ప్రభుత్వ శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

**విద్యుత్ శాఖ:** రెస్టారెంట్ ముందున్న ట్రాన్స్ఫార్మర్ ను అక్రమంగా ఏర్పాటు చేశారని, తక్షణమే దానిని పరిశీలించి తొలగించాలని కోరారు. **మున్సిపల్ శాఖ:** నోటీసులు ఇచ్చినా గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు జరిపారని, డ్రైనేజీ ఆక్రమణకు పాల్పడ్డారని, పీఎఫ్ చెల్లింపులు చేయట్లేదని మరియు ఫైర్ (అగ్నిమాపక) అనుమతులు లేవని ఫిర్యాదు చేశారు.

**పోలీస్ శాఖ:** గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు జరిపి జాతిపితను అవమానించినందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనకాల బాలకృష్ణ, ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, అలివేలు, చింతలచెరువు దుర్గ, కుంపటి శివలతో పాటు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మల్లెల వీరనారాయణ, అటికెటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**అధికారుల స్పందనపైనే సర్వత్రా ఆసక్తి:**

కేవలం వినతిపత్రాలు స్వీకరించడమే కాకుండా,అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.వ్యక్తిగత వివాదాలు రాజకీయ ఘర్షణలకు దారితీయకుండా,చిన్న వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.వచ్చిన ఆరోపణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? రెస్టారెంట్ యాజమాన్యం దీనిపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## అటవీ సంరక్షణ మన అందరి బాధ్యత

**సిసిఎఫ్ బీమా నాయక్**

**అటవీ ప్లాంటేషన్ పరిశీలించిన సిసిఎఫ్ బీమా నాయక్**

**ప్లాంటేషన్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి**

చంద్రుగొండప్రభాతవార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రగొండ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మద్దుకూరు ఈస్ట్ బీట్ లో ఉన్న 30 హెక్టార్లలో ఉన్న ప్లాంటేషన్ ను చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సిసిఎఫ్) బీమా నాయక్, మంగళవారం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తో కలిసి పరిశీలించారు. మొక్కల సంరక్షణ, మొక్కల ఎదుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై అడవి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించడంతోపాటు, పర్యావరణ పరిరక్షణకు, అడవుల సంరక్షణకు, ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోడు వ్యవసాయం పేరుతో అడవులను ధ్వంసం చేయడం, చెట్లను నరకడం, వేట పేరుతో వన్యప్రాణులను వేటాడటం, అడవుల్లో విద్యుత్ ఉచ్చులు బిగించడం, వంటివి చేస్తే అట్టి వారిపై అటవీ రక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కే తేజస్వీ, డిప్యూటీ రేంజర్ కే లక్ష్మీ ప్రపతి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## రీసర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే వివరాలను**

**క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి**

**రీసర్వేలో తప్పులకు తావులేకుండా పారదర్శకంగా**

**భూ వివరాల నమోదు**

పెనుబల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



జిల్లాలో భూముల రీసర్వే పనులను పకడ్బందీగా, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెనుబల్లి మండలం తుమ్మలపల్లి రెవెన్యూ గ్రామం, కల్లూరు మండలం రఘునాథగూడెం రెవెన్యూ గ్రామం, తల్లాడ మండలం లక్ష్మీ ప్రపురం రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో సర్వే పనుల పురోగతిని సమీక్షి ంచి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. భూములకు సంబంధించిన వివరాలపై అభ్యంతరాలు లేదా సందేహాలు వ్యక్తమైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వే బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు రీసర్వే పనులను నిరంతరం పర్యవేక్షి స్తూ, రోజువారీ పురోగతిని సమీక్షి ంచాలని, పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట తల్లాడ, పెనుబల్లి, కల్లూరు తహశీల్దార్లు కె. కరుణాకర్ రెడ్డి, జి. వీరభద్ర నాయక్, కె. బ్రహ్మేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 13)** దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్‌లోని యలమంచి సీతారామయ్య భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) దుమ్ముగూడెం మండల మహాసభ మండల అధ్యక్షులు గుడ్ల సాయిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు అధికారంలోకి వచ్చిన తరువాత లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రభుత్వాలు అధికారం వచ్చిన తరువాత నిరుద్యోగులను మరిచిపోయిందని ఆయన దుయ్యబట్టారుబడుగు బలహీన వర్గాలకు చెందిన అనేకమంది యువత ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాలు ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారుప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ అమలుపై ప్రశ్నలు ఉన్నాయని వంశీకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎంటెక్ బీటెక్ ఎంఏ, బీఈడీ టీటీసీ నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువతకు తగిన ఉద్యోగాలు లభించక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులతో పాటు ఇతర ఖాళీలను కూడా గుర్తించి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారునిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వాలు నిరక్ష ్యం చేస్తే రానున్న కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాలను హెచ్చరించారుఈ మహాసభల్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మర్మం చంద్రయ్య సీఐటీయూ మండల కన్వీనర్ కొమరం చంటి సర్పంచ్ కోర్సా లింగరాజు మద్ది సాయికిరణ్ రెడ్డి గుమ్మడివరపు రాజేష్ అడ్రంగి శివ కోట్ల శివశంకర్ ఎస్డీ బషీరుద్దీన్ షేక్ (బబ్లు) కుర్సా నాగరాజు వనిజ సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

